Date = 20-11-73
304153

నేడే కొత్త ప్రారంభం!
హోటల్ మాతా
(ఏయిర్ కండిషన్డ్)
డీలక్స్ నాన్ వెజిటేరియన్ రెస్టారెంటు
తిన్నా టపరు సెంటరు, స్టేషన్ రోడ్,
గుంటూరు—1. ఫోన్: 21377

మద్రాసు
శనివారం
19—11—'73

THE ANDHRA PATRIKA
Regd. No. 1118

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K.NAGESWARA RAO

సంపుటాలు 60
సంచికలు 221
పేజీలు 4 వెలి 16 పైసలు
(విమానంద్వారా 21 పైసలు)

ఆరోగ్యకరమగు పుష్టికరమగు
అయిన సరిమిశ్రమం
సాధన శుక్రసంజీవన్
పిప్పళ్ళి శక్తివంతమైన
టానిక్ మరియు అపోషణ
నివారణ
ఔషధాలు-సారా

నాయకత్వం విషయంలో రాజకీయ వర్గాలలో ముమ్మరంగా సంచలనం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 18 : ఆంధ్రప్రదేశ్ శాసన సభా కాంగ్రెస్‌పక్ష నాయకత్వం వ్యవహారంలో రాజకీయ సంచలనం ప్రారంభమైంది. నిన్న చాలా ముమ్మరమైన సంచలనం ప్రారంభమైంది. శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డితో ఉదయం ఒక అరగంట సేపు శ్రీ జి. చొక్కారావు, సాయంత్రం ఒక అరగంట సేపు శ్రీ నూకల రామచంద్రారెడ్డి ప్రభుత్వాల సమావేశము. శ్రీ జలగం వెంగళరావు డా. మర్రి చెన్నారెడ్డితో సమావేశము, శ్రీ వెంగళరావు— శ్రీ జనారెడ్డి సంప్రతింపులు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు అనుచరులు—శ్రీ బ్రహ్మానందరెడ్డి అనుచరుల మధ్య రాయబారాల సంరంభము శాసన సభ్యులలో ఎవరు నాయకులు అవుతారనేటు వంటి అనక్తిని, కుతూహలాన్ని తారస్థాయికి తెచ్చింది.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు అనుచరులు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అనుచరులు కలిసి ఏర్పడ్డ ఫలితే వారు ముఖ్యమంత్రి కాక తప్పదని, వారు ఉభయులు కలవాలనే ఒక తీవ్ర యత్నం బయలుదేరింది. ఆంధ్రప్రాంతం నుంచి శ్రీ అమర్‌నాథ్‌రెడ్డి, తెలంగాణా ప్రాంతం నుంచి శ్రీ వి. పురుషోత్తంరెడ్డి, శ్రీ యత్నంతో ప్రముఖ పాత్ర వహిస్తున్నారు. శ్రీ బ్రహ్మానందరెడ్డిని శ్రీ పురుషోత్తంరెడ్డి, శ్రీ అమర్ నాథరెడ్డి నిన్న సాయంత్రం చూచి మాట్లాడారు. శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డితో ఆయన నివాసంలో శ్రీ జి. చొక్కారావు, శ్రీ ఉమారెడ్డి కూడా శ్రీ బ్రహ్మానందరెడ్డితో మాట్లాడారు.

ఎవరు నాయకులుగా ఉంటే బాగుంటుందని శ్రీ బ్రహ్మానందరెడ్డి అడుగగా, మీరే ఉంటే బాగుంటుందని తాము చెప్పగా, అ ప్రశ్న రేచిన అయన అన్నారనీ, అయితే మరెవరు అనగా, నీరూ నీరేనా మేము చెప్పినట్లు నింటామని తాము అన్నప్పుడు అయన సమ్మతిని ఒక సభ్యుడు అన్నారు. "మేమేమో ప్రధానమంత్రి చెప్పినట్లు నడుచుకుంటామని చెబుతున్నాము. నీరేనా మేము చెప్పినట్లు నింటామని అంటున్నారు. దేనుగు ఉంది." అని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారట.

మొన్న ఢిల్లీ నుంచి వచ్చిన శ్రీ వెంగళరావు తమ నాయకత్వానికి అందరి సహకారాన్ని పొందగలమని, అధిష్ఠానవర్గం యొక్క ఆశీర్వచనాలు కూడా పొందగలమని ధైర్యంగా కనిపిస్తున్నారు. నిన్న ఢిల్లీ నుంచి తిరిగి వచ్చిన మాజీ మంత్రి శ్రీ జి. చొక్కారావు కూడా ఏదో సాధించుకువచ్చినట్లు ఉత్సాహంగా కనిపిస్తున్నారు.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి నరసింహారావు హైదరాగూడా బసలో కూడా ఎవరో నుంచి ఆయన అనుచరులు కలుసుకుని జిల్లాల వారీ తమ తమ అభిప్రాయాలు వారికి తెలుపుచుంటున్నారు. ఆంధ్ర సమస్య పరిష్కారానికి, సమైక్యత పరిరక్షణకు శ్రీ నరసింహారావు అంతస్సే ఉన్నారనీ, దీని పరిష్కారానికి ప్రధానమంత్రి చేసే కృషిలో ఆయన ఎప్పటికీ అంతరాయంగా ఉండరని శ్రీ నరసింహారావు అన్నారు. శ్రీ వెంగళరావు కూడదని ఉద్ఘాటించుకున్నారు. ప్రధానమంత్రి శ్రీ వెంగళరావును బలపరచడమనే కార్యక్రమానికే గట్టిగా పూనుకుంటే వారంతా ఏమి చేస్తారనేది ఇప్పుడు చర్చనీయాంశంగా ఉంది. వారి నాయకుడు ప్రధాన మంత్రి చెప్పినట్లు వింటామని అంటున్నారు గాబట్టి, ఎవరిని అధిష్ఠానవర్గం నాయకులుగా చేసినా, నలుగురినీ సంప్రతించి వారి భావాలు కూడా తెలుసుకుని వారి ఇష్టమైన నిర్ణయం చేయ్యడానికి శ్రీ బ్రహ్మానందరెడ్డికి కూడా అభ్యంతరం లేదనీ, అయితే నాయకుని నిర్ణయం వ్యవహారంలో కొందరు కేంద్ర నాయకులు అవలంబించిన వైఖరి సబబుగా లేనందు. వలననే శ్రీ బ్రహ్మానందరెడ్డి కొంత బాధ పడ్డారని ఆయన అనుచరులు చెబుతున్నారు. నాయకత్వాన్ని కోరుతున్న శ్రీ వెంగళరావు, శ్రీ చొక్కారావు, శ్రీ రామచంద్రారెడ్డి కూడా ప్రధానమంత్రి చెప్పినట్లే వింటామని చెబుతున్నారు. అంటే ఇందులో ఎవరి మటుకు వారికి తమ పేరే ఆమె చెప్పగలరని ఆశపడుతున్నట్లు కనిపిస్తున్నది. అయితే ఇప్పుడు సచారం మటుకు శ్రీ వెంగళరావు, శ్రీ చొక్కారావుల మధ్య జోరుగా జరుగుతోంది. ఎవరి మటుకు వారు తమదే విజయమని తిరుగుతున్నారు.

బసుదేవ్‌పూర్‌లో పోలీసు కాల్పులు : ఇద్దరి మృతి
బెంగాల్ బంద్‌లో మరో ఇద్దరి హత్య

కలకత్తా, నవంబరు 18: బెంగాల్‌బంద్ సందర్భంగా నిన్న ముర్షిదాబాద్‌జిల్లా, బసుదేవ్‌పూర్‌లో కాసురూప్ ఎక్స్‌ప్రెస్ రైలును ఆటకాయించిన అల్లరి గుంపును చెదరగొట్టేందుకు పోలీసులు కాల్పులు జరిపారు. ఫలితంగా ఇద్దరు మరణించారు.

పోలీసులు అంతకుముందు లాఠీచార్జి జరిపి బాష్పవాయుగోళాలను ప్రేల్చారు. ఇదంతా జరగడానికిముందు అక్కడికి వెళ్లిన యిద్దరు పాత్రికేయులతో సహా వలంటీర్లను కత్తి తో పొడవటం జరిగింది.

జనం ఒక జీపును తగులబెట్టారు. కాసు రూప్ ఎక్స్‌ప్రెస్ తాలూకు చాలా బోగీలకు నిప్పు అంటించడానికి ప్రయత్నించారు.

పురులియా జిల్లాలోని బుర్రాబజార్‌లో మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ మద్దతుదారు పాత్రికేయుడ్ కార్యకర్తను కత్తితో పొడిచి చంపాడు.

దార్జిలింగ్ జిల్లాలోని జోర్బంగళాలో ఒక ఎస్టేట్ మేనేజరును సి. పి. ఐ. ఎం. కార్మికులు హత్య చేశారు.

ఇతర సంఘటనలలో మంగళకరు కత్తి పోట్లకు గురయ్యాము.

ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థ శంకర రే పై విషయాలను వెల్లడిస్తూ, ప్రజలు బంద్‌ను దాదాపు తిరస్కరించారని, అయితే యింతమాత్రాన అధిక ధరలను, నష్టాలను పౌరులను ప్రజలు అంగీకరించారని కాదని, గనుక ప్రభుత్వము యీ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని పరిస్థితిని మెరుగు పరచేందుకు కృషిని కొనసాగించాలని అన్నారు. బసుదేవ్‌పూర్‌లో పరిస్థితి అదుపులోకి వచ్చిందన్నారు.

బంద్ సందర్భంగా కొట్టివేట కొన్ని పార్టీల వారి మధ్య ఘర్షణలు జరిగాయి. టన్ డమ్ మీదుగా 4 విదేశీ విమాన సంస్థలకు చెందిన 11 అంతర్జాతీయ విమాన సర్వీసులు నిన్న రద్దు చేయబడినవి.

బంద్ సందర్భంగా కలకత్తాలో 14 మందితో సహా రాష్ట్రమంతటా కలిసి మొత్తం 300 మందికి పైగా ఆరెస్సు చేయడం జరిగిందని, వారిలో మార్క్సిస్టు ఎం. పి. శ్రీ అజిత్ షాహా కూడా వున్నారని కలకత్తా పోలీసు కమిషనర్ చెప్పారు.

మద్రాసు, నవంబరు 18 : పెరియమెట్‌లోని సిజెన్‌హౌస్ రోడ్డు శనివారంనాడు 45 ఏళ్ళ వ్యక్తి శవం కనిపించింది. శుక్రవారంనాడు సెంట్రల్ స్టేషన్ సమీపంలో రైలుకట్ట మీద మరో 35 ఏళ్ళ వ్యక్తి శవం కనుపించింది. ఈ రెండు శవాల జనరల్ ఆసుపత్రిలో శవాల గదిలో ఉంచారు.

పెట్రోలు దర పెరుగుతూపోకతప్పదు: ప్రభుత్వం వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 18 : పెట్రోలు, పెట్రోలియం వస్తువుల ధరలు మరింతగా పెరుగగలవనీ, ప్రత్యామ్నాయ ఇంధన శక్తిని అగినంతగా పెంపొందించుకునే వరకూ, లేక కొత్త ఇంధన శక్తిని కనుగొనేవరకూ పెట్రోలియం సరిమితంగా వాడుకుంటూ జీవించటం నేర్చుకు రావలనీ పెట్రోలియం రసాయనిక శాఖ ప్రజలకు సలహా యిచ్చింది. ఒక పత్రికా ప్రకటనను విడుదల చేసింది. కొత్త ఇంధనశక్తిని పెంపొందించటానికి అయిదేళ్ళు, పదేళ్ళు యింకా అంతకన్న ఎక్కువగానో పట్టవచ్చని ఈ పత్రికా పేర్కొన్నది.

ఎరువులకు కావలసిన నత్రిజను ఉత్పత్తి చేయ్యటానికీ, రోడ్డు రవాణా వ్యవస్థను నిర్వహించటానికీ వ్యవసాయపు పంపు సెట్లనూ, ట్రాక్టర్లనూ నడపటానికీ కావలసిన డీసెల్ నూనెను ఉత్పత్తి చేయటానికీ ప్రతి అవసరం ముడినూనెనూ దేశం పొదుపు చేసుకోవలసి వుందనీ, అంతగా అత్యవసర వస్తువుగాని పెట్రోలు వాడకాన్ని నిరుత్సాహపరచి, తగ్గించటం ద్వారా మాత్రమే యిది సాధ్యం కాగలదనీ ఈ పత్రికా వివరించింది.

మనం యిప్పుడు బారల్ 3.80 డాలర్లకు దిగుమతి చేసుకుంటున్న ముడినూనె ధర సదీ డాలర్లకు పెరుగవచ్చుని, అందువల్ల పెట్రోలు వాడకాన్ని నిరోధించే మరొక మార్గం లేదనీ ఈ పత్రికా పేర్కొన్నది. పెట్రోలు అనేది కనీసం భారతదేశంలో అత్యవసర వస్తువు కానేకాదని ఈ పత్రికలో అభిప్రాయపడటం జరిగింది

ఆహారధాన్యాల వంటి అత్యవసర వస్తువుల విషయంలో మాత్రమే రేషనింగ్‌ను ప్రవేశపెట్టటం జరిగిందని, అత్యవసర వస్తువు కాని పెట్రోలు విషయంలో రేషనింగ్ ద్వారా కాక ధర పెంచటం ద్వారానే పొదుపు సాధించటం సమర్థనీయమని ఈ పత్రిక వివరించింది.

రేషనింగ్‌ను ప్రవేశపెట్టటానికి ఎంతో వ్యయంతో ఒక పెద్ద యంత్రాంగాన్ని ఏర్పాటు చేయవలసిన విషయం అలా వుంచి రేషనింగ్‌తో పాటే అనేక అక్రమ లావాదేవీలు తలెత్తగలవనీ, ఇప్పుడు తీసుకున్న చర్యలన్నీ నిరర్థకమై పెట్రోలు వాడకం తగ్గకపోతే అప్పుడు రేషనింగ్ ప్రవేశపెట్టక తప్పదనీ ఈ పత్రిక వివరించింది.

కిరోసిన్ ధర పెంపకం కొంత వింతగా కనిపించినా, ఈ ధరను కొద్దిగా పెంచినందు నల్ల వినియోగదార్లకు కావలసిన నంత కిరోసిన్ లభించగలదని ఈ పత్రిక వివరించింది.

పనికిరాని నూనె పునఃశుద్ధికి ప్రయోగం

హైదరాలిక్ యంత్రాలలో వినియోగించబడిన అవంతరం పరికిరాయిందా నూనెను పునఃశుద్ధి చేసి వినియోగించవచ్చని కాన్పూరు లోని రక్షణ శాఖ పరిశోధనాలయం చేసిన ప్రయోగాలవల్ల విదితమైంది. ఈ నూనె పేరు హో. ఎం. హెచ్. బి. (అయిల్ మినరల్ హైడ్రాలిక్ బఫర్) రక్షణశాఖకు శుద్ధనూనె సాలుకు రెండు లక్షల లీటర్ల అవసరం. ప్రస్తుతం దీన్ని దిగుమతి చేసుకుంటున్నారు. ఈ నూనెను ఒకసారి వాడిన తరువాత పారబోస్తున్నారు. అలా కాకుండా ఈ నూనెను తిరిగి శుద్ధిచేసి, కొన్ని పదార్థాలు కలిపితే అసలు నూనె లక్షణాలు దీనికి తిరిగి లభించగలవని ప్రయోగంలో తేలింది. ఇందుతో వాడిన నూనెను శుద్ధిచేసే కర్మాగారాన్ని స్థాపించటానికి సంబంధించిన పరిశీలనలు పారంభించబడ్డాయి.

అక్టోబరు నెలలో 80 మిలియన్ కె. జి.ల నూలు ఉత్పత్తి

బొంబాయి, నవంబరు 18 : ఈ సంవత్సరం అక్టోబరు నెలలో దేశంలోని నూలు వస్త్రాల మిల్లులలో 80 మిలియన్ కె. జి.ల ప్రతి నూలు, 318 మిలియన్ మీటర్ల నూలు వస్త్రాల ఉత్పత్తి చేయబడినట్లు నేడు లెక్కలు ప్రకటించబడింది.

అక్టోబరు నెల అంతంనాటికి కాంపోజిట్ నూలువస్త్రాల మిల్లు వద్ద 0.473 లక్షల మెట్రిక్ టన్నుల అమ్మని వస్త్రాలు, 0.864 మెట్రిక్ టన్నుల అమ్మనివేయబడిన వస్త్రాలు వున్నాయి.

మదరాసు నగర వార్తలు

రిసినాయిలు మీద అమ్మకం పన్నును 3 నుంచి 8.5 శాతానికి పెంచుతూ ఒక ప్రత్యేక గెజెట్ ద్వారా ప్రకటించడం జరిగింది. ఇందువల్ల రిసినాయిల్ విక్రయదారు కొద్దిగా సెలవవచ్చని అండియన్ అయిల్ కార్పొరేషన్ వర్గం వారు అంటున్నారు.

* * *

జనరల్ ఆసుపత్రి నుండి సిటీ బస్సు నుంచి శనివారంనాడు చూల్లై, లోట్టికార మొదలి పిడి వాచేవన్ (20) పడిపోయాడు. తరువాత అతడు ఆసుపత్రిలో మరణించాడు.

* * *

మన్నడిలో ఆటోస్కైకిల్ మీద పోతున్న ఒకని నుండి సెంట్రల్ ఎక్సైజు అధికారులు శుక్రవారంనాటి రాత్రి రు. 4 లక్షల విలువ చేసే 12 కిలోగ్రాముల బరువు కల 100 బంగారు బిస్కట్లను పట్టుకున్నారు. అతను తొడుక్కున్న చొక్కా జేబులో వానిని దాచి ఉంచాడు. అతనిని అరెస్టు చేశారు.

* * *

కెడ్‌హిల్స్ ప్రాంతంలో అయిదవ తేదీన ఒక ఇంటి వంటమనిషి కరువుయ్య అయింట్లో ఖర్చుపెట్టి దాచి ఉంచిన రు. 39,800 రేసుకుని పారిపోయాడు. అతనిని ఆరురోజుల అనంతరం పోలీసులు తంజావూరు జిల్లాలోని అతని స్వగ్రామంలో పట్టుకున్నారు. రు. 33,520 కూడా దొరికింది. కేసు దర్యాప్తు జరుగుతున్నది.

బీజపూర్ జిల్లాలో భూకంపాలు

బీజపూర్, నవంబరు 18 : గత పక్షం రోజులుగా స్వల్ప భూకంపాలు మరి అవుతున్నట్లు ఈ ప్రదేశపు ప్రజలు ప్రకటించారు. నిన్న ఉదయం గూడా స్వల్ప భూకంపాలు సంభవించాయి. సింధ్రి ఇక్కడికి 70కి. మీ దూరంలో వున్నది.

ఒక అనేక అంతస్థుల భవనంలో సహా కొన్ని గృహాలు ఈ భూకంపాల వలన బీటలు వారాయి.

పూనా నుండి భూగర్భ నిపుణులు రేపు సింధ్రికి రాగలరని తెలుస్తున్నది.

ఉస్మానియా ఖగోళ శాస్త్రంకోర్సు మూడేళ్ళకు పొడిగింపు

హైదరాబాదు, నవంబరు 18: ఉస్మానియా విశ్వ విద్యాలయం ఈ సంవత్సరం నుండి ఖగోళ శాస్త్రం కోర్సును మూడు సంవత్సరాలకు పొడగిస్తున్నది. భారతదేశం అంతటిలో ఉస్మానియా విశ్వ విద్యాలయం మాత్రమే ఖగోళ, ఖగోళభవుతికశాస్త్రాలలో పోస్టు గ్రాడ్యుయేట్, రీసెర్చి కోర్సులను నిర్వహిస్తున్నది.

విశ్వ విద్యాలయ ఉన్నత విద్యా కేంద్రానికి నిజామియా, రంగపూర్‌లలో మొత్తం రెండు ఖగోళ వేధశాలలు ఉన్నాయి. రంగపూరు వేధశాలలో, ఆస్ట్రేలియాలోకల్లా పెద్దదైన 48 అంగుళాల పారాబోలికరిఫ్లెక్టర్ దూరదర్శిని వున్నది.

డిశంబరు 2 న పరంగలులో తెలంగాణా వేర్పాటువాదుల సభ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 18 : తెలంగాణా ప్రజాసమితి, తెలంగాణా సమన్వయసమితి తెలంగాణా ప్రభుత్వోద్యోగుల సంఘం, పలువ సంస్థలు చేసిన నిర్ణయానుసారం, వరంగల్లులో డిశంబరు 25వ తేదీన రాష్ట్రవిభజనకు కట్టుబడినవారందరితో ఒక సభ జరుగుతుంది.

ఈ విషయాన్ని నిన్న ఇక్కడ ఒక పత్రికా విలేకరితో తెలంగాణా ప్రజాసమితి అధ్యక్షుడు శ్రీ బి.సత్యనారాయణరెడ్డి ప్రకటించారు. రాష్ట్రవిభజనకు కట్టుబడిన రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ సభలో పాల్గొంటారని ఆయన చెప్పారు.

శ్రీ కాంతయ్య అధ్యక్షతన ఒక అతిథ్య సంఘం ఏర్పడింది. దీనిలో శాసనసభ్యుడు శ్రీ యస్.యస్.రాజ, పార్లమెంటు సభ్యుడు శ్రీ యస్.బి.గిరి, శాసన సభ్యుడు శ్రీ టి.పురుషోత్తమరావు తదితరులు వున్నారు.

తెలంగాణాలోని 9 జిల్లాల నుండి ఈ సభకు ప్రతినిధులు రాగలరని, శ్రీ అశోక్ మెహతా, శ్రీమతి తారకేశ్వరినిన్హా, శ్రీయుతులు పీలూ మోడి, మధులిమాయే రాజనారాయణ, జార్జి ఫెర్నాండెస్, కర్పూరీఠాకూర్, జంబూనాథ్ రావు దోతే, అటల్‌బిహారీవాజపేయీ వంటి వివిధ రాజకీయపక్ష నాయకులను ఈ సభకు ఆహ్వానిస్తున్నామని శ్రీ రెడ్డి చెప్పారు.

జైఆంధ్రఫ్రంట్‌కు చెందిన శ్రీ తెన్నేటి విశ్వనాథం, శ్రీ గొతు లచ్చన్న సభలో పాల్గొంటున్నారని ఆయన తెల్పారు.

మాజీ సైనికులకు స్వయంఉపాధి పథకాలు : ప్రత్యేక సంస్థ ఏర్పాటు

హైదరాబాదు, నవంబరు 18 : మాజీ సైనికుల స్వయం ఉపాధి పథకాల ప్రోత్సాహానికి, సహాయానికి ఒక సంస్థను స్థాపించే విషయాన్ని కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నదని కేంద్ర ఉపరక్షణ మంత్రి శ్రీ కె. బి. సత్యనాయక్ నిన్న ఇక్కడ చెప్పారు.

స్వయం ఉపాధి పథకాలకు ఆ సంస్థ సాంకేతిక మార్గదర్శకత్వాన్ని, తక్కువ వడ్డీధనాన్ని ఇవ్వాలనేది తమ ఉద్దేశ్యమని శ్రీ సత్యనాయక్ పత్రికల వారితో చెప్పారు. ధనంలో అధికభాగం బ్యాంకులు ఇస్తాయి. రాష్ట్ర ప్రభుత్వాల నుండి పూర్తి సహకారం లభించనిదే ఈ పథకం జయప్రదం గాదని శ్రీ సత్యనాయక్ కొక్కి చెప్పారు.

మాజీ సైనికుల పునరావాసానికి సంబంధించిన విషయాలపై ఉపమంత్రి ప్రభుత్వ శాఖల డైరెక్టర్లతో, కార్యదర్శులతో చర్చలు జరిపారు. ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్‌ఛేంజీలు మాజీ సైనికులకు నివిధంగా సహాయం చేయగలవో అలోచించుచున్నవి. ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయటానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిందని ఆయన చెప్పారు. ఖాళీ ప్రాంతాలను క్రమించుకోనేందుకు మరిని, సహకార సంఘాలను మాజీ సైనికులకు ప్రభుత్వం కేటాయించటానికి గూడా రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది. ఆంధ్రప్రదేశ్‌లో కనుక్కుతం ఇలాంటి సంఘాలు తొమ్మిది వున్నాయి.

మాజీ సైనికుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం 17,500 ఎకరాల వ్యవసాయ భూమిని కేటాయించిందని శ్రీ సత్యనాయక్ చెప్పారు.

దాదాపు 60 వేల మంది పదాతి సైనికులు, నావికులు, వైమానికులు వారి 30వ పడిలో ప్రతి సంవత్సరం 'రిజర్వు'గా మారుతున్నారని ఆయన చెప్పారు. రెక్రిటెంట్ కలోనల్, దానితో సమాన హోదాగలవారు, దానికి క్రింది తరగతి అధికారులు 48—52 సంవత్సరాల వయస్సుమధ్య పదవీ నిరమణ చేస్తున్నారని, దాదాపు 45 వేల మాజీ సైనిక సిబ్బందికి పౌర జీవితంలో తిరిగి స్థిరపడటానికి సహాయం అవసరమని ఆయన తెల్పారు. వీరిలో 600 మంది ఆఫీసర్లు.

1971 భారత పాకిస్తాన్ సంఘర్షణ అనంతర యుద్ధరంగంలో గాయపడిన వారికి, మరణించిన వారి కుటుంబాలకు, పింఛను సౌకర్యాలు, ఇతర మినహాయింపులను ఉదారం చేశామని, ఈ నడుపాయాలను 1947 నుండి జరిగిన సైనిక సర్వీసులో దెబ్బతిన్న వారికి గూడా పరిగణించామని శ్రీ సత్యనాయక్ చెప్పారు.

కేంద్రప్రభుత్వం, ప్రభుత్వరంగ సంస్థలు, చాలా రాష్ట్ర ప్రభుత్వాలు, ఉద్యోగ విషయాల్లో మాజీ సైనికులకు ఇస్తున్న రిజర్వేషన్ శాతం కంటె ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇస్తున్న రిజర్వేషను తక్కువ అని శ్రీ సత్యనాయక్ చెప్పారు.

రాష్ట్రంలో 1973 సం. జూన్ 30వ తేదీ నాటికి 4,251 మంది మాజీ సైనికులు ఉద్యోగాల కోసం ఎంప్లాయ్‌మెంటు ఎక్స్‌ఛేంజీలలో పేర్లు నమోదు చేయించుకున్నారు. 1973 సం. మొదటి అర్ధభాగంలో 185 మంది మాజీ సైనికులకు మాత్రమే ఉద్యోగాలు చూపించబడ్డాయి. వీటిలో 71 మాత్రమే రాష్ట్రప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వ పరిశ్రమలకు చెందినవి. అయితే అసలు మాజీ సైనికులకు ఆ కాలానికి కేటాయించబడ్డ ఖాళీలు 257.

ఉభయకాంగ్రెస్‌లూ చేరువయ్యే అవకాశం: ప్రధాని ప్రస్తావన

లక్నో, నవంబరు 18 : దేశసమస్యల పరిష్కారానికి పరిమితస్థాయిలో అయినా ఉభయ కాంగ్రెస్‌లూ చేరువకాగల అవకాశాన్ని గురించి ప్రధాని శ్రీమతి గాంధి నిన్న ఇక్కడ జరిగిన ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ శాసనసభా పక్షం సమావేశంలో సరోక్షంగా ప్రస్తావించారు.

ముఖ్యంగా శ్రీ కామరాజు కాంగ్రెస్‌కు దగ్గరయ్యే అవకాశాన్ని గురించి అతిజాగ్రత్తగా, అతిసూక్ష్మంగా ప్రస్తావించి శ్రీమతి గాంధి 'శ్రీకామరాజు, మరికొందరూ దేశ సమస్యలను పరిష్కరించటానికి మనం చేరువకావాలని భావిస్తే మనం ఆ విషయాన్ని గురించి ఆలోచించాలి' అని అన్నారు.

శ్రీ కామరాజుతో తాము యిటీవల జరిపిన చర్చలను ప్రస్తావించి శ్రీమతి గాంధి 'ఆయన ఎదల మనకు చాల గౌరవం వుంది' అని అన్నారు.

ప్రధాని తమ ప్రసంగంలో ప్రతిపక్షాలకు విధానాలూ, సిద్ధాంతాలూ లేవని నిశితంగా విమర్శించారు. ఎన్ని ప్రయత్నాలు జరిగినా ఒకటిగా చేరటం కూడ ఈ ప్రతిపక్షాలకు సాధ్యపడలేదని ఆమె అవహేళం చేశారు.

ఉత్తరప్రదేశ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అధ్యక్షుని గురించి జోస్యం చెప్పటం తమకు సాధ్యం కాకపోయినా ప్రజలు కాంగ్రెస్‌నే బలపరచగలరన్న నమ్మకం తమకు ఉందనీ, ప్రతిపక్షాలు సదా పేద దారి లోక్కిన విషయం ప్రజలు బాగా తెలుసనీ ఆమె అన్నారు. ఎన్నికల విషయం అలా వుంచి రాష్ట్ర పు మెసుకబడిన తనాన్ని పొలగించటానికి కేంద్రం సేయగలిగిందంతా చేస్తుందని ప్రధాని హామీ యిచ్చారు.

శ్రీమతి గాంధి నిన్న లక్నో విశ్వవిద్యాలయానికి సకబంధించిన లీర్‌బల్ సాప్రు హాస్టల్‌కు కూడా ప్రారంభోత్సవం జరిపారు. కస్తూర్బా హాస్టల్ భవనాలకు శంకుస్థాపన చేశారు.

ఆ తరువాత ప్రధాని లక్నో నిత్య విద్యాలయం అధ్యాపకులు, విద్యార్థుల సమావేశంలో ప్రసంగిస్తూ ప్రాంతీయ అర్థిం అసమానతలను లగించి సమాజంలోని చెడును తొలగించటానికి ప్రభుత్వం కంకణం కట్టుకున్నదని అన్నారు. నిరుద్యోగం, ఆరికి అసమానత అన్న విద్యార్థులలో అశాంతికి కారణాలనీ, ఈ అశాంతి మనదేశంలోనేకాక అనేక యితర దేశాలలోకూడ వుందనీ ప్రధాని అన్నారు.

శ్రీమతి గాంధి నిన్న అఖిలభారత ఉర్దూ సంపాదకుల ద్వితీయ మహాసభలోకూడా ప్రసంగించారు,

ఉర్దూ శక్తివంతమైన అఖిలభారత భాష అని, అది ఒక కులానికో, మతానికో సంబంధించినది కాదని ప్రధాని అన్నారు.

పత్రికా స్వాతంత్ర్యం పేరిట కల్లబొల్లి ధర్నాలు అనుచితమని అంటూ శ్రీమతి గాంధీ, నిమానంలో లోపం వల్ల తాము ఒకసారి లోప్‌లో కొద్ది కాలం ఆలస్యంగా బయలుదేరటం జరుగగా, ఆ ఆలస్యానికి కారణం తాము లోప్‌లో కొన్న యింటి బేరం ఖరారు కావటంలో జరిగిన జాప్యం అని ఒక పత్రిక ప్రకటించిందనీ, ఆ వార్త అసత్యమని ఒక ఎం. పి. ప్రకటన చేయగా ఆ పత్రిక ఆ ప్రకటనను ప్రచురించలేదనీ అన్నారు. ఆ పత్రిక చేత ఆ ప్రకటనను బలవంతంగా ప్రచురింపచేయటానికి లేదని, అలా చేస్తే అది పత్రికా స్వాతంత్ర్యానికి భంగం కలిగించటమని నలుగురూ చెప్పమన్న గలరనీ ఆమె అన్నారు.

'కుటిలుణ్ణి కాదు': ఆస్తి ఆర్జన ప్రచారంపై నిక్సన్ జవాబు

హ్యూస్టన్, నవంబరు 18 : 'నేను కుటిలుణ్ణి కాదు. నా రాజకీయ జీవితంలో ఎన్నడూ న్యాయానికి అడ్డుతగల్లేదు. అక్రమ లాభార్జనకు పూనుకోలేదు. కొద్ది రోజుల్లో నా ఆస్తిపాస్తుల పూర్తి వివరాలను సిద్ధం చేయించి బహిరంగంగా ప్రకటిస్తాను. నా సంపదలో ప్రతి పైసా నేను ఆర్జించిందే' అని అమెరికా అధ్యక్షుడు నిక్సన్ నిన్న డిస్నీవరల్డ్‌లో జరిగిన ఒక పత్రికాగోష్ఠిలో వివరించారు.

"దాదాపు రెండు లక్షల డాలర్ల జీతంలో నివిధ ప్రాంతాలలో ఎన్నెన్ని ఆస్తులు ఎలా సంపాయించారని ప్రశ్నిస్తూ ప్రచారం అవుతున్న కథనాలను గురించి అడిగిన విలేకరులకు శ్రీ నిక్సన్ పైవిధంగా జవాబిచ్చారు. వాటర్‌గేట్ ఉదంతానికి సంబంధించి అధ్యక్ష భవనంలో జరిగిన సంభాషణలలో కొన్ని లోపుపై సమోదు కావి మాట నిజమేనని లోపు అయిపోవటమే అందుకు కారణమని ఇందులో అసాధారణమేమీ లేదనీ శ్రీ నిక్సన్ అన్నారు. తమవద్ద గల లోపులను న్యాయస్థానానికి సమర్పించటానికి తాము సిద్ధంగా వున్నామనీ, అవి తమ నిర్దోషిత్వాన్ని నిరూపించగలనీ ఆయన అన్నారు.

వాటర్‌గేట్ ఉదంతంలో పెదని మొదట కొందరుండటానికి ప్రతివాది హోవార్డ్ హంట్ డబ్బు ఆడిగాడని ఆరోపణలు వున్నవి వార్తలు నిజమేనా అని ప్రశ్నించగా దాన్ని గురించి తాను ఈ సంవత్సరం మార్చి 21 న మొదటి సారిగా విన్నామని శ్రీ నిక్సన్ అన్నారు.

ఇంగ్లీష్ ఛానెల్ క్రింద సొరంగం

లండన్, నవంబరు 17 : ఇంగ్లీష్ ఛానెల్ క్రింద సొరంగం నిర్మాణానికి సంబంధించిన ఒప్పందంపైన నేడు బ్రిటిష్ ఎదేశాంగ వ్యవహారాల కార్యదర్శి సర్ఆలెక్ డగ్లస్‌హోం, ఫ్రెంచి విదేశవ్యవహారాల మంత్రి శ్రీ మిషెల్ జోబర్టు సంతకాలు చేశారు.

శ్రీ అరవింద ఆశ్రమం మాత కాలధర్మం

పాండిచేరి, నవంబరు 18 : గత ఆరు మాసాలుగా అస్వస్థులుగా వుంటున్న శ్రీ అరవిందాశ్రమం మాత గత రాత్రి 7—2. గంటలకు గుండెపోటుతో స్వర్గస్థులయ్యారు.

మాత వయస్సు 96 సంవత్సరాలు. ఆశ్రమం అధికారులు మాత స్వర్గస్థులైన విషయం నేటి ఉదయమే ప్రకటించారు.

ఆశ్రమ అధికారులు మాత మృతిని గురించి తెలియజేస్తూ రాష్ట్రపతికి, ప్రధానికి టెలిగ్రాములు యిచ్చారు.

భక్తులు, శిష్యులు తదితరులు ఆఖరుసారి దర్శించి శ్రద్ధాంజలిఘటించేందుకువీలుగా ఆమె భౌతికకాయాన్ని ఆశ్రమం ధ్యానమందిరంలో శ్రీ అరవిందుని ప్రక్కనే వుంచారు. మాత భౌతిక కాయాన్ని జరీవున్న సిల్కు శాలువతో కప్పివుంచారు.

పాండిచేరి లెఫ్టినెంట్ గవర్నరు శ్రీ చెడ్డిలాల్ నేటి ఉదయం ఆశ్రమానికి వచ్చి, పాండిచేరి ప్రభుత్వం తరఫున మాత భౌతికకాయంపై పూలమాల వుంచారు.

మాత భౌతిక కాయాన్ని ఖననంచేసేరోజు సెలవుగా ప్రకటించేందుకు రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది.

భక్తులు దర్శించి శ్రద్ధాంజలి ఘటించేందుకు వీలుగా మాత భౌతికకాయాన్ని, చెడిపోవడం ప్రారంభమయ్యేవరకు వుంచడం జరుగుతుందని ఆశ్రమ అధికారులు చెప్పారు. మాత భౌతికకాయాన్

పాలసీ పోయినది

ఎల్.ఐ.సి. పాలసీ నెం. 86553424 పాలసీ నెంబరు పోయినట్లు రోయిలు వచ్చినందున ఈ ప్రకటన తేదీ లగాయితు ఒక నెలలోగా ఎట్టి ఆక్షేపణలు రాకుంటకానిచో సరియైన విలువ తెల్పి నకలు ఇవ్వబడును. కె. వి. వై. శాస్త్రి, డివిజనల్ మేనేజర్, హైదరాబాద్ 18.11.73

ప్రకటన

కొత్త పేటలాలాకా అనికి గ్రామకావరమ్లు 1. త్యాలిసీతయ్యగారి కుమార్తె రామాచార్యులు 2. త్యాలి బుచ్చెన్నగారి భార్యలు అమ్మాయిలనే కొత్తలమ్మ ఇందుమూలముగా తెలియచేయునది ఏమనగా మారో 1వ వారికుమారుడు మన్నూమారో 2వ వారి పెదమామగారి మనుమడు మన్నూ అయిన త్యాలి సత్యనారాయణమూర్తి లోకుల వద్ద అప్పులు చేయు తలంపులో ఉన్నట్లు తెలియగా ఆతనికి ఏ విధమైన ఆస్తిపాస్తులేదు. అతడు చేసిన ఋణములు చేయబోయే ఋణములతోహామీ ఎట్టి విమిత్తమున్నూలేదు. కనుక్కులను కొనుగు చెయువు అని యూహించి తెలియందు మూలముగా తెలియచేయడమైనది

త్యాలి రామాచార్యులు (విశాఖ)
త్యాలి బుచ్చిఅమ్మాయి జనే గొల్లాలమ్మ (విశాఖ)
ఆపిడి 12—11—73

టి టి దేవస్థానముల విద్యా సంస్థలు
జూనియర్ కాలేజి ఫార్ మ్యూజిక్ & డ్యాన్సు, తిరుపతి

తిరుపతి యస్ వి కాలేజి ఫార్ మ్యూజిక్ & డ్యాన్సునందు ఈ క్రింద వివరించిన సబ్జక్టులు బోధించుటకు ట్యూటర్లుగా నియమించబడుటకై దరఖాస్తులు కోరబడుచున్నవి.
1 భరత నాట్యము.
2 ఫ్లూటు
(ఏ) అర్హతల అభ్యర్థులు 50% మార్కులకు తక్కువగా మొదటి లేక రెండవ తరగతి పట్టభద్రులై యుండవలెను.
(బి) ఒక్కొక్క డిగ్రీ పొందియుండని అభ్యర్థులు పై రెండు సబ్జక్టులలో ఎక్కువ పాండిత్యము కలిగియున్నయెడల అట్టి వారుకూడా దరఖాస్తు చేయవచ్చును.
(బి) జీతము స్కేలు రు. 150—10—200
దరఖాస్తులు తేది 30—11—73 వరకు ఈ క్రింద సంతకం చేసిన ఆఫీసర్ టి టి. దేవస్థానములు, ఆఫీసునకు చేరునట్లు పంపవలెను.
ఈ తమ దరఖాస్తులను నిర్ణీత నమూనాలోనే గూడా తమ సంతకము పుట్టిన తేదీకి నిదర్శనా సర్టిఫికెట్లు యొక్క అసలు జతపరచి పంపవలెను.
టి వెంకటేశ్వర్లు,
డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

హోమియోపతి

హోమియోపతి వైద్య నిలయములో సమర్థ వంతమైన పోస్టల్ ట్యూషన్ బయలుదేరినది. ప్రస్తుతం నమోదు కొనుగ వారుండి.
Indian Institute of Homoeopaths
Kumbakonam - T- 612001.

ముద్రాస్ సిటీ సివిల్ X వ అసిస్టెంట్ జడ్జి కోర్టు
E. P. No. 599/73 in O. S. No. 1163/70
పిటిషనర్: ఇ.ఎస్.ఎస్. స్వామినాథన్ ఇతర్లు
రెస్పాండెంట్లు: శ్రీ రాజేంద్ర రామదాసుజీవారు, మహంత్ శ్రీ హాతిరామ్‌జీ మఠం, తిరుపతి.
రు. 9543—73 రాబట్టుటకై దాఖలు చేయబడిన పై ఇ.పి. నిమిత్తం పైన తెలిసిన కోర్టుకు హాజరగుటకై 17—12—73 తేదీ ఉ. 11 గం.కు వాయిదా వేయబడినది. నీవు ఆ రోజు కోర్టుకు రానిచో ఎక్‌పార్టీగా విచారింపబడి తీర్పునివ్వబడును.
ఎస్. ముత్తుదొరై,
పిటిషనర్ తరపు అడ్వకేటు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
(అమలాపురం)
సరుగుడు మరియు యూక్లిప్టస్ ప్లాంటేషన్ కూపుల అమ్మకము

నెల్లూరు సౌత్ డివిజనులో గల నెల్లూరు మరియు సత్యవేడు రేంజినందు సరుగుడు మరియు యూక్లిప్టస్ ప్లాంటేషన్ కూపులను డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసరు, నెల్లూరు సౌత్ డివిజన్, నెల్లూరువారిచే లేక వారి అనుమతి పొందిన ఇతర ఆఫీసరుచే గాని డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసరు, నెల్లూరు సౌత్ డివిజన్, నెల్లూరు వారి కార్యాలయము నందు 28—11—1973 తేది ఉదయం 11 గం.లకు బహిరంగ వేలంలో విక్రయింపబడును. అన్ని అంటుములయొక్క పూర్తి వివరములు మరియు అమ్మకపు షరతులకు డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసరు, నెల్లూరు సౌత్ డివిజన్, నెల్లూరు వారివద్ద లభించును.
టి. వి. రంగరాజన్,
డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసరు,
నెల్లూరు సౌత్ డివిజన్, నెల్లూరు.

ప్రకటన
అమలాపురం వజ్రాలపేటు
జడ్జి కోర్టులో O. P. 13/73
పిటిషనరు : అరిగెల బలరామమూర్తి
రెస్పాండెంట్లు :
లేటు అరిగెల కృష్ణమూర్తిగారికి బ్యాంకులో రావలసిన పొదుపు రాబట్టుకొనుటకు సర్టిఫికెట్టు యివ్వవలెనని కోరుతూ పై నెంబరుదాఖలు చేసిOP.23.11.73 తేదికి వాయిదా గనుక ఆక్షేపణలు ఉన్న వారు పాలుదారులు తగిన 10—30 గంటలకు హాజరు తెలుపు కొనవలెను
యస్. వెంకట్రావు,
పిటిషనరు తరపున అడ్వకేటు
అమలాపురం, తేది 8—11—73

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు
పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటు-టెండరు నోటీసు

ఈ దిగువ ఉంచిన రిచ్చిలో 1—1—1974 గాయితు 31—12—74 వరకు గోదావరి నది వరద కట్టల నుండి, వరదకట్టల అమ్ముకొనే కొలు హక్కు కలిగియుండుటకు ధవళేశ్వరము గోదావరి హెడ్ వర్క్స్ డివిజను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారిచే సీల్డు టెండర్లు 19—12—73 తేదీ సాయంకాలము 4—00 గంటల వరకూ తీసికొనబడును. టెండరు ఫారముల కొరకు దరఖాస్తులు 10—12—73 తేదీ లోపుగా పేనేజరు గారికి అందవలెను. టెండరు షెడ్యూలు 15—12—73 తేదీ లోపుగా, ఆఫీసు పనివేళ ఏ రోజునైనా, ఆఫీసు వేళలలో సమర్పించవలెను. టెండరు షెడ్యూలు ఖరీదు ప్రతి రిచ్చికి సీల్డుకాకుండా రు 10.33 లు ఈ మొత్తము ఎటువంటి వరిస్తులలోను తిరిగి ఇవ్వబడదు. టెండరు షెడ్యూల్సు పోస్టుద్వారా పంపవలసిన యెడల రు 1—50 పైసలు అదనముగా చెల్లించవలెను. ఏ విధముగానైన పోస్టులు జేబుకు, ఈ ఆఫీసుకు ఎటువంటి బాధ్యత లేదు. టెండర్ నోటీసులో సూచించబడిన విధముగా టెండరు పెట్టదలచినవారు ప్రతి రిచ్చికి ఎదురుగా వ్రాసిన ధరావతు సొమ్ము చలాన రూపముగా టెండర్లతోపాటు జతపరచవలయును. ధరావత్తు సొమ్ము జతపరచని టెండర్లు తిరస్కరించబడగలవు. గోదావరి హెడ్ వర్క్స్ డివిజను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారు రీజన్‌ను విడదీసి ఒకరికన్న ఎక్కువ మందికి ఇచ్చుట మరియు, ఏ టెండరున్నైనను లేదా మొత్తము టెండర్లన్నైనను ఏ కారణము తెలుపకయే తిరస్కరించు అధికారము కల్గి యున్నారు.

వరుస నెం. 1	రిచ్చి పేర్లు 2	ధరావత్తు సొమ్ము 3	ఏవిధమైన కాంట్రాక్టులు 4
1.	అఖండ గోదావరి ఎడమ గట్టు	రు.	కొలు ఎగ్రిమెంటు
	కి. మీ 0/0 నుండి 16/0	1000	"
	కి. మీ 16/0 నుండి 42 0	500	"
2.	అఖండ గోదావరి కుడి గట్టు		
	కి. మీ 0.0 నుండి 16/0	2000	"
	కి. మీ 16/0 నుండి 40 0	500	"
3.	గౌతమి కుడి గట్టు		
	కి. మీ 0,0 నుండి 20/0 (0.0 నుండి 1.0 మినహా)	200	"
	కి. మీ 20/0 నుండి 40,0	200	"
	కి. మీ 40/0 నుండి 65,0	200	"
	కి. మీ 65 0 నుండి 77.232	200	"
4.	గౌతమి ఎడమ గట్టు		
	కి. మీ 0/0 నుండి 20/0	100	"
	కి. మీ 20 0 నుండి 35/0	100	"
	కి. మీ 35/0 నుండి 45/0	100	"
5.	వశిష్ఠ కుడిగట్టు		
	కి. మీ 0/0 నుండి 33/0	200	"
	కి. మీ 33 0 నుండి 39 0	100	"
	కి. మీ 39/0 నుండి 45/0	100	"
	కి. మీ 45/0 నుండి 75/0	200	"
6.	వశిష్ఠ ఎడమ గట్టు		
	కి. మీ 0/0 నుండి 30/0	200	"
	కి. మీ 30/0 నుండి 48.0	200	"
	కి. మీ 48/0 నుండి 80/0	200	"

(సం) వి. పౌరిరాజ్,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు,
గోదావరి హెడ్ వర్క్స్ డివిజను, ధవళేశ్వరము.

లక్ష్మీగారిపల్లెలో అప్పర్ ప్రైమరీస్కూల్ ఆవశ్యకత

లక్ష్మీగారిపల్లె, నవంబరు 18 : చిత్తూరు జిల్లా పలమనేరు తాలూకాలో ఒక అప్పర్ ప్రైమరీస్కూలు, పెట్టిగుంటలో ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభించడం అవసరమని స్థానిక యువజన సంఘాధ్యక్షుడు శ్రీ బి.వంగిలి రాములు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

పెట్టిగుంట, చెర్లపాలెం, తురకపల్లె, చెర్లపాడు పారిజనవాడలకు రోడ్లు, విద్యుత్ సరఫరా వసతులు కల్పించాలని, పారిజనులకు ఉచితంగా స్థలాలు సరఫరా చేయాలని, ఇండు కట్టించి యివ్వాలని ఆయన కోరారు.

ప్రయాణభత్యం హెచ్చింపు : తూర్పు జిల్లా గ్రామ వికాసాధికారుల విజ్ఞప్తి

శ్రీకాళహస్తి, నవంబరు 17: గ్రామ వికాసాధికారులను ప్రభుత్వోద్యోగులుగా గుర్తించాలని, ప్రయాణ భత్యాన్ని రూ. 10 నుండి రూ. 40కి పెంచాలని, సర్వీసు నియమాలు జారీ చేయాలని, చిత్తూరుజిల్లా గ్రామ వికాసాధికారుల సంఘ సర్వసభ్య సమావేశం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. జిల్లా సంఘ అధ్యక్షుడు శ్రీ పి. రామమూర్తిరావు అధ్యక్షత న ఈ సంఘం ఇటీవల ఇక్కడ సమావేశం జరిపింది.

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల మేరకు జిల్లా కలెక్టరు, జిల్లాలోని గ్రామ వికాసాధికారుల ఉద్యోగాలను భాయం చేయాలని వారు కోరారు.

జిల్లాలోని చాలా మంది గ్రామ వికాసాధికారులకు ప్రాబేషను డిక్లేరు చేయలేదని, ఆ విషయంపై జిల్లా పరిషత్తు కార్యదర్శి బి. డి. వో. లకు తగిన ఉత్తర్వులు పంపాలని వారు విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశంలో నెల్లూరు జిల్లా సంఘ అధ్యక్షుడు శ్రీ పి. రామమూర్తి, కార్యదర్శి శ్రీ జయదేవదాసం, ప్రకాశంజిల్లా కార్యదర్శి శ్రీ శివప్రసాద్ గూడా పాల్గొన్నారు.

శ్రీ బి. సాంబశివ నాయుడు వందన సమర్పణ చేశారు.

వైద్యము

దీర్ఘరోగులకు ఉత్తమ నిజ్జవైద్యం, పరిశీలించి (బండ్లకు) అచ్చటే నరమూల బలపాపత అంగము చిన్నదై అవసరకాలములో అంతర్భవిస్తే, ఆపరేషన్ లేకుండా నమ్మకంగా చేయబడును. వ్రయంగానచ్చి సంప్రదించవలెను.
శ్రీ బాలాజీ వైద్యశాల,
డా. దేవర, మద్రాసు— 17
H.O. టి. టి. రోడ్, తెనాలి, ఫోన్ 551.

ప్రకటన
19వ తేదీ ఫలితములు
369 మద్ది కోటేశ్వరరావు, పత్తివలస
605 కాకొట్లు శీతయ్య, పత్తివలస
1319 దర్శిలక్ష్మి మ్మ, కోడుగువల్లి
1323 గాదంశెట్టి రామసుబ్బమ్మ పెదరావ పాలెం.1799గుండాసు రేమబాబు, గుంటూరు
జనతా పైనాన్షియల్ కార్పొరేషన్ వీరాల.

Grams : 'Comark'
Phone : P M B X 4I746
ఆంధ్రప్రదేశ్ స్టేట్ కోఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్
5-2-68, జామ్‌బాగ్, హైదరాబాద్-1
R.C. No. 560/T S R C/70—71
Engg—1, Dt 25—8—73
టెండరు నోటీసు

ఈ క్రింద తెలియపర్చిన యంత్రములు మరియు వ్యవసాయ పరికరములను సరఫరా చేయుటకు ఉత్పత్తిదార్ల నుండి లేక అధికార యుక్తమైన డీలర్ల నుండి సీలువేసిన కొటేషన్లు, ఈ క్రింది సంతకపు దారునికి 20—12—1973 తేది మ. 3 గం. లోపు అందునట్లు కోరబడుచున్నవి. వచ్చిన కొటేషన్లు 20—12—73 తేదీన సా.4 గంటలకు హాజరైన టెండరర్లు లేక వారి అనుమతి పొంది హాజరైన ప్రతినిధుల సమక్షంలో తెరువబడును. ఉత్పత్తిదార్లు అన్ని పాటములకు లేదా ఏ కొన్నింటికైనను తమ ఉత్పత్తి స్థాయిని బట్టి కొటేషన్లు పంపవచ్చును.

క్ర.సం.	పాటములకు పేర్లు	కావలసిన సంఖ్య
1	4 పిల్లర్ డ్రిల్ (12' × 6' × 20')	
	స్టీల్ బాడీ.	3
2	పిల్లరుగది (12' × 6' × 18')	
	స్టీలుబాడీ—	6
	(2) వాగళ్లు	
3.	వర్రోఎం.ఎస్. వాగళి	6
2,	వర్రో ఎం.బి. వాగళి	10
3.	వర్రోఎం.బి.డిస్క్ వాగళి	3
2.	వర్రోడిస్క్ వాగళి	3
	(3) ఎల్. ఇ. పి. ట్రాక్టర్లకు గేజిపిల్స్	6 సెట్లు
	(4) కల్టివేటర్స్	
	11 టైన్ స్ప్రింగ్ టైపు	3
	9 టైన్ స్ప్రింగ్ టైపు	9
(5)	కల్టివేటర్‌అమర్చబడిన సీడ్—కమ్ — ఫెర్టిలైజర్ డ్రిల్—	3
(6)	డిస్క్ హారోస్ (16డిస్కులు)	9
(7)	లెవలింగ్ బ్లేడ్సు	3
(8)	బాడీరిడ్జి (చెరకుబోదులకు)	3
(9)	పవర్ టిల్లర్స్ (పవి)	3
(10)	మొక్కజొన్నపిల్లర్లు	3

సరఫరాదారుడు పేమంటు నిబంధనలు, గ్యారంటీ సమయము వగైరా తెలియచర్చ వలెను.
ధరావతు : యంత్రములు విలువలో 2½ శాతం విలువగల మొత్తమును ధరావతు విధముగా డిమాండు డ్రాఫ్టుద్వారా పెడరేషనుకు చెల్లించవలెను.
జనరల్ మేనేజర్.

విద్యుచ్ఛక్తి మండలి తెలంగాణా ఉద్యోగుల సమ్మె నోటీసు

హైదరాబాద్, నవంబరు 18 : డిసెంబరు 4 వ తేదీన తెలంగాణా ప్రాంత మంతటా రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలి తెలంగాణా ఉద్యోగులు సమ్మె జరుపనున్నట్లు, జూజమాన్వానికి నోటీసు జారీచేశారు.

ఈ ఉద్యోగుల కోర్కెల సాధనకోసం సమ్మెతప్ప గత్యంతరంలేదని విద్యుచ్ఛక్తిమండలి తెలంగాణా ఉద్యోగసంఘం కార్యనిర్వాహక సంఘం నవంబరు 11 వ తేదీన శుక్రవారం సమావేశమై తీర్మానించింది.

గ్రామ సుండంధర్మల్ కేంద్రం సర్కిల్ నుంచి కొండాపుర్ యు. డి. సి. లను సరంగల్లు, నిజామాబాద్, హైదరాబాద్ సర్కిళ్ళకు బదిలీచేయడాన్ని తుంగభద్ర దిగువకాలవ సర్కిల్ ఎల్. డి. సి. లను ఖమ్మం సర్కిల్‌కు బదిలీచేస్తూ జారీ అయిన ఉత్తర్వుల అమలు గాకపోవడాన్ని, ప్రమోటు అయిన యు. డి. సి. లను తగిన డిపార్టుమెంటు పరీక్షలలో ఉత్తీర్ణులు కావడానికి కనీసము మూడుసార్లు అవకాశం ఇవ్వాలని వెలిబుచ్చిన కోర్కెలను తోసివేయడాన్ని నిరసిస్తూ సెలెక్షన్ గ్రేడు ఉద్యోగాలు, ఆడిటింగ్ ఎల్.డి.సి, బిల్లు కలెక్టర్ల ఉద్యోగాలు సృష్టించాలని ఈ సంఘం కోరుతున్నది.

జనసంఘం విదానాలపై కాంగ్రెసు అధ్యక్షుని విమర్శ

గ్వాలియర్, నవంబరు 19: కాంగ్రెస్ అధ్యక్షుడు డా: శంకర్ దయాల్ శర్మ, జనసంఘ పద్ధతులను నిశితంగా విమర్శించారు. జమ్మూ—కాశ్మీర్‌లో మత విద్వేషాలను రెచ్చగొట్టటం ద్వారా పాకిస్తాన్‌బృందం గడిపేందు జనసంఘం పాదనం అవుతున్నదని మధ్య ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం ఏర్పాటుచేసిన ఒక సమావేశంలో ప్రసంగిస్తూ డా: శర్మ ఆరోపించారు.

జమ్మూ కాశ్మీర్‌లో యిటీవల జరిగిన సంఘటనలను ప్రస్తావించి, శ్రీనగర్‌లో, పాకిస్తాన్ అనుకూల వర్గం వారు అల్లర్లు లేవదీయగా, అందుకు ప్రతికారంగా జనసంగ్ జమ్మూలోని విద్యారు అను రెచ్చగొట్టిందని ఆయన తెలిపారు. దీని ఫలితంగా పాకిస్తాన్‌తో గల సరిహద్దును కాపాడవలసి వున్న మన భద్రతా బలాలు, యీఅల్లర్లను అణచివేయటం కోసం తమ దృష్టిని మళ్లించవలసి వచ్చిందని ఆయన అన్నారు.

జాతిని బలహీనం చేసేందుకు మతశక్తులు పన్నిన కుట్రగా దీనిని ఆయన అభివర్ణించారు. ఆర్. ఎస్. ఎస్. జనసంఘము, తమ యిటీవలి చర్యల ద్వారా తాము భారతదేశంలో కాక, పాకిస్తాన్ ప్రధానమంత్రి శ్రీ జుల్ఫీ ఏ. భుట్టోతో పుస్తులు తేలిందని కాంగ్రెస్ అధ్యక్షుడు విమర్శించారు. ఈ శక్తుల విషయంలో జాగ్రత్త వహించ వలసినదిగా పార్టీవారిని ఆయన హెచ్చరించారు.

ఈ మతశక్తులు, భద్రతా సంబంధమైన సమస్యలను కేవలం యుద్ధంతోబాటు, దేశం యొక్క అభివృద్ధి కి అవరోధం కలిగించే శాస్త్ర కళాపాలు సాగిస్తున్నాయని డా: శర్మ చెప్పారు.

కాంగ్రెస్ సిద్ధాంతాన్ని పరిరక్షిస్తూ, శ్రీమతి ఇందిరాగాంధి నాయకత్వంలో దేశం, మహాత్మా గాంధి, జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ పటేల్ జీవిత కాలాలలో కాంగ్రెస్ చేపట్ట పథకాలు తీసుకున్న నిర్ణయాలను అమలు జరుపుతున్నదని అన్నారు.

సర్దార్ పటేల్ నిర్దేశించిన మార్గాన్ని తాము అనుసరిస్తున్నట్లు చెప్పటం ద్వారా జనసంగ్, ప్రజలను తికమక పరుస్తున్నదని కాంగ్రెస్ అధ్యక్షుడు ఆరోపించారు.

"పీపీ పర్సులు మాజీ సంస్థానాధీశుల ప్రత్యేక హక్కులను రద్దుచేసే విషయంలో జనసంగ్ విధానం ఏమిటి?" అని డా. శంకర్ దయాల్ శర్మ ప్రశ్నించారు.

అనంతపురంజిల్లా తాత్కాలికోపాధ్యాయుల ప్రదర్శన

అనంతపురం, నవంబరు 17: అనంతపురం జిల్లాలోని 465 మంది తాత్కాలికోపాధ్యాయులు, తమను జిల్లా పరిషత్ సెలెక్షన్ కమిటీ ముందుకు పిలువకుండానే తమ సర్దీసును అను రెగ్యులరైజు చేయాలని కోరుతూ లూనెల 10న యిక్కడ ప్రదర్శనలు జరిపారు. వారంలా పూర్తిగింపుగా వెళ్లి జిల్లా కలెక్టరుకు, జిల్లా విద్యాశాఖాధికారికి మెమోరాండంలు సమర్పించారు.

తరువాత జిల్లాస్థాయిలో తమ సంఘం నూతన కార్యకార్యవర్గమునకు క్రింది వారిని ఎన్నుకున్నారు: అధ్యక్షుడు: శ్రీ ఎం.రామయ్య, ఉపాధ్యక్షులు: (శ్రీ సి.నరసింహమూర్తి, శ్రీ కె. నారాయణరావు, శ్రీ కె.గోవిందరెడ్డి, ప్రధాన కార్యదర్శి: శ్రీ బి.వెంకటసుబ్బయ్య, కార్యదర్శులు:శ్రీ పి.ఎల్.ఎన్.శాస్త్రి, శ్రీ కె.ఆర్. రంగనాయకులు, శ్రీ ఎన్.పి.నారాయణ.

మద్రాసు మార్కెట్టు

మద్రాసు, నవంబరు 17: ఆకంచిన దానికి వ్యతిరేకంగా గింజలు, నూనెధరలు యీ వారం గూడా పెరిగాయి. ఆంధ్రలో నుండీలకు కొత్త వేరుశనగ వంట దిశంబరు నెల రెండో అర్థభాగంలోగానీరాదని తెలుస్తున్నది. గుజరాత్ నుండి వేరుశనగ, నూనెల ఎగుమతులపై నిషేధం విధించవచ్చుననే భయం ధరల పెరుగుదలకు కొంత కారణమని చెప్పున్నారు. డిశంబరు చివరి అర్థభాగంలో గాని మార్కెట్ సరళి భాయంగా తెలియదు.

స్థానిక వనస్పతి పాక్టరీ, బజారు డీలర్లు మాత్రమే ఈ వారం నగరవినియోగానికి నూనె కొన్నారు. బెంగుళూరులో ధరల ఎక్కువగా వున్నందున అక్కడి వ్యాపారులు ఆకర్షణీయమైన కొనుగోలు రేట్లతో ముందుకు వచ్చారు. వారం మొదటో క్వింటాలు రూ. 725 బెంగుళూరు వ్యాపారులకు అమ్మకాలు జరిగినట్ల తెలుస్తున్నది. ధరలు క్రమంగా పెరుగుతున్నందున స్థానిక వ్యాపారులు ముందుగా మాట బహ్యటానికి సుముఖులుగా లేరు. క్వింటాలు రూ 660 తో ప్రారంభమయిన నూనెధర, వారాంతానికి రూ 690, రూ695 కు పెరిగింది. శని వారం మధ్యాహ్నం ధర రూ 690.

నగరవినియోగానికి ఈ వారం 1000 బస్తాల శీతాకాలం వేరుశనగ ఎక్కాయి. సక్కాధర రూ 260 నుండి శుక్రవారానికి రూ 285కి పెరిగింది. శనివారం మధ్యాహ్నం ధర రూ. 278. ఉత్తర, దక్షిణ ఆర్కాట్లు, కేంద్రాలకు 32,900 బస్తాల గింజలు ఎక్కాయి. సక్కా ధర రూ 260, 265 నుండి వారాంతానికి రూ 280, 285 కు పెరిగింది.

వారాంతానికి ధరలు ఇలా వున్నాయి:—

పచ్చిబియ్యం:— నెల్లూరు (72 కె. జి.) పాతవి రూ 135, చిడి పాతవి (75 కె. జి. రూ 130 నుండి రూ 135, బి. ఆర్.20 (72 కె. జి.) రూ 112 నుండి రూ 113, కురువై కొత్తవి (75 కె. జి.) రూ 102 నుండి రూ 103, చిల్లరగా 2 లీటర్లు నెల్లూరు రూ 3.10, కిలిడి రూ 3.10 నుండి రూ 3.25, బి. ఆర్. 20 రూ. 2.25 నుండి రూ 2.40.

ఉప్పుడుబియ్యం:— (75 కె. జి.) శిరుమణి రూ 115, కురువై కొత్తవి రూ 101 నుండి రూ 105, చిల్లరగా 2 లీటర్లు. శిరుమణి రూ 2.25 నుండి రూ 2.60 కార్ రూ 2.15.

సనగలు:— (క్వింటాలు) రూ 235 నుండి రూ 237.

శనగపప్పు—(క్వింటాలు) రూ 264 నుండి రూ 265, చిల్లరగా లీటరు రూ 2.40 నుండి రూ. 2.50.

బటాణీ:—(క్వింటాలు) రూ 245 నుండి రూ 250.

బటాణిపప్పు:— (క్వింటాలు) రూ 260.

కందులు:— (క్వింటాలు) గోండా ఎర్రవి యు.పి. రూ 160 నుండి రూ 162.

కందిపప్పు:— (90 కె. జి.) రూ 160 నుండి రూ 220, చిల్లరగా లీటరు రూ. 2.10 నుండి రూ 2.70.

మినుములు:— (క్వింటాలు) విజయవాడ రూ 195, నైజాం రూ 189 నుండి రూ 190

మినపప్పు:— (90 కె. జి.) రూ 207 నుండి రూ 217, చిల్లరగా లీటరు రూ. 2.10 నుండి రూ 2.35.

పెసలు:— (క్వింటాలు) వరంగల్లు రూ 195 నుండి రూ 200.

పెసరపప్పు:— (90 కె. జి.) రూ 210 నుండి రూ 222, చిల్లరగా లీటరు రూ. 2.20 నుండి రూ 2.30.

మిరప:— (క్వింటాలు) రామనాథపురం రూ. 520 నుండి రూ 550, పరి రూ 470 నుండి రూ 490, సేట రూ 550 నుండి రూ 560, చిల్లరగా కె. జి. రూ 6.00.

వెల్లుల్లి:— (క్వింటాలు) జామ్‌నగర్ పెద్దవి రూ 380 నుండి రూ 400, చిన్నవి రూ. 300. చిల్లరగా కె. జి. రూ 3.50 నుండి రూ. 4.00.

ధనియాలు:— (క్వింటాలు) గుంటూరు రూ. 260 నుండి రూ 270, గుంటకల్లు రూ 240 నుండి రూ 250, నైజాం రూ 240 నుండి రూ 250, చిల్లరగా కె. జి. రూ 3.00 నుండి రూ 3.40.

చింతపండు:— (క్వింటాలు) స్పెషల్ 1973 రూ 430 నుండి రూ 450, ఒకటువరకం రూ 400, రెండవరకం రూ 380 నుండి రూ 390, 1972 ఒకటువరకం రూ 320 నుండి రూ 330, రెండవరకం రూ 300 నుండి రూ 310., 1971 ఒకటువరకం రూ 240 నుండి రూ 250, రెండవరకం రూ 220 నుండి రూ 230, చిల్లరగా కె. జి. రూ 3.75 నుండి రూ 4.50.

బెల్లం:— (క్వింటాలు) స్పెషల్ రూ 240 నుండి రూ 250, ఒకటువరకం రూ 210 నుండి రూ 220, రెండవరకం రూ 190 నుండి రూ 200, చిల్లరగా కె. జి. రూ. 1.90 నుండి రూ. 2.50.

కుంకుళ్ళు:— (క్వింటాలు) రూ 180, చిల్లరగా కె. జి. రూ 2.00 నుండి రూ 2.25.

పసుపు:— (క్వింటాలు) సేలం రూ 500, ఈరోడ్డు రూ 420 నుండి రూ 430, చిల్లరగా కె. జి రూ 6.00.

మద్రాసుకార్పొరేషన్ కౌన్సిల్ రద్దుకు కాంగ్రెస్ ఆందోళన

మద్రాసు, నవంబరు 18 : నగర కార్పొరేషన్‌లో ప్రజలకు "అవినీతి" ప్రజల దృష్టికి తెచ్చేందుకు శాసనసభ సమావేశం కానున్న రేపటి రోజున పాలిక్ కార్నర్ నుంచి పోర్టుకు కాంగ్రెస్ శాసనసభ్యురాలు శ్రీమతి అనంతనాయకి నాయకత్వంలో ఒక పూరేగింపు జరుగుతుంది. నగర కౌన్సిల్‌ను రద్దు చేసి, "అవినీతికి పాల్పడిన వారిపై" వెంటనే చర్యలు తీసుకోవాలని వారు కోరుతారు.

శుక్రవారంనాడు జరిగిన కాంగ్రెస్ నాయకుల సమావేశంలో ఈ నిర్ణయం జరిగింది. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వి. రామయ్య ఆ సమావేశానికి అధ్యక్షత వహించారు.

కాంగ్రెస్ శాసనసభ్యులు, కార్పొరేషన్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ విద్యార్థి, తదితర విభాగాల నాయకులు అపూరేగింపులో పాల్గొంటారని రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ వి. కె. షణ్ముగసుందరం పత్రికలవారికి విన్న చెప్పారు.

శుక్రవారంనాడు జరిగిన సమావేశంలో శ్రీయుతులు ఎం. భక్తవత్సలం, ఇ. వి. కె. సంపత్, టి. కోసల్రాం పాల్గొన్నారు. నగర కౌన్సిల్ పనుపతి ధనరాజు నాయకత్వంలో కార్పొరేషన్‌లోని అన్ని విభాగాలలో అవినీతికి సంబంధించిన వివరాలు సేకరించేందుకు ఒక సంఘాన్ని ఈ సమావేశంలో ఏర్పాటు చేశారు.

వీలయితే ఇతర పక్షాల సహకారంతో ఈ విషయమై ఒక ఆందోళన జరిపేందుకు తమ పార్టీ ప్రయత్నించగలదని శ్రీ మణ్ణాగ సుందరం అన్నారు.

గత ఏడెనిమిదేండ్లలో దాదాపు ఎనిమిది కోట్ల రూపాయలు "కార్పొరేషన్‌లో అవినీతి" కారణంగా నష్టమైనట్లు శుక్రవారం నాటి సభలో వివరించినట్లు తెలుస్తున్నది.

నగర కౌన్సిల్‌ను రద్దుచేసి, ప్రత్యేక అధికారిని నియమించవలసిందిగా సోషలిస్టు పార్టీ కూడా కోరింది.

పెట్రోలు రేషనింగుకు తమిళనాడు ప్రభుత్వ యత్నం

మదరాసు, నవంబరు 18: కేంద్రం పెట్రోలు రేషనింగుకు అనుకూలంగా నిర్ణయించే పక్షంలో రాష్ట్రంలో దాదాపు అమలు జరిపేందుకు తమిళనాడు ప్రభుత్వం ఒక పథకాన్ని రూపొందిస్తోంది.

అందుకు కావలసిన వివరాలన్నిటినీ రాష్ట్ర ప్రభుత్వం సేకరిస్తున్నది. పెట్రోలు రేషనింగు జరిపే అవసరాలు లేకపోతేనే కేంద్ర పెట్రోలియం శాఖామంత్రి ప్రకటించిన ఉప్పు ధన్యాన్ని స్వల్పవ్యవధిలో రేషనింగు అమలు జరిపేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉండాలనుకుంటున్నట్లు అధికార ప్రతినిధి ఒకరు నిన్న తెలియ చేశారు.

ఆధిక శాతం కమిషన్ కోర్కెను మన్నించే వరకు పెట్రోలుకు నూనె కంపెనీలకు ఇండెంట్లు చేయరాదని డీలర్లు నిర్ణయించుకున్నా పెట్రోలు కొరత ఏర్పడిందన్న ప్రశ్నయే లేదు ప్రభుత్వానికి ఇంతవరకు అందలేదని ఆయన అన్నారు.

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌వారు నగరంలో 10 మంది తమ డీలర్లద్వారా పెట్రోలు సరఫరాకు ఏర్పాటు చేసిందని ఆయన చెప్పారు. వాడకందారులకు కావలసినంత పెట్రోలు సరఫరా చేయవలసిందిగాను బంకు లైసెన్సుదారులకు, పెరిగే పక్షంలో లాకప్‌కాలు అదుపుచేసేందుకు పోలీసు సహాయం అవ్వగలమని ప్రభుత్వం ఐ. ఒ. సి.కి తెలియచేసింది. మరో రెండు విదేశీ నూనె కంపెనీల బంకులు కూడా నూనె సరఫరా చేస్తున్నట్లు ఆయన తెలియ చేశారు.

మట్లి తొగటపల్లి మహిళామండలి

లక్కిరెడ్డిపల్లి, నవంబరు 17 : మట్లి తొగటపల్లిలో 35 మంది మహిళలు యిటీవల సర్పంచ్ శ్రీ ఎం.సి.వెంకట్రామన్న అధ్యక్షతన సమావేశమై మహిళామండలిని ఏర్పాటు చేసుకున్నారు. సమితి శ్రీ శీల సంక్షేమశాఖాధికారి శ్రీమతి మీనాక్షమ్మ మహిళామండలి కార్యక్రమాలను వివరించారు.

మహిళామండలికి అధ్యక్షులుగా శ్రీమతి ఎం. నాగమబ్బమ్మ, కార్యదర్శిగా శ్రీమతి ఎం. పి. లక్ష్మమ్మ, కోశాధికారిగా శ్రీమతి ఎం

కేంద్ర వేతనాలు కోరుతూ ఎన్.జి.ఓ.ల ధరణా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 17 : కేంద్ర ఉద్యోగులతో సమానంగా సిరభత్యం, కరువు భత్యం చెల్లించాలని, ధరల పెరుగుదల నుండి రక్షించి కరువుభత్యం నిర్ణయించాలని, జంటనగరాలలోని తాత్కాలిక ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, అమీనాల నమోదరించి కనీస వేతనం నిర్ణయించాలని, 8.33 శాతం బోనస్ చెల్లించాలని కోరుతూ రాష్ట్ర ఎన్.జి.ఓ.ల సంఘం ఆధ్వర్యాన వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు నేడు ఉదయం కర్ఫ్యూ నిషేధాజ్ఞల నడుమ ధరణా జరిపారు.

రాష్ట్ర ఉద్యోగుల అభిలాషలకనుగుణ్యం పలువు సమస్యలపై ఈ ధరణా జరిగింది. ఆంధ్ర ఎన్.జి.ఓ.ల సంఘం నాలుగు తరగతి ఉద్యోగుల సంఘం, ఉపాధ్యాయులు, ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్లకు చెందిన నగరంలో వివిధ రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలలో పని చేస్తున్న 100 మంది ధరణాలో పాల్గొన్నారు. ఉదయం 11 గంటలకు ధరణా ప్రారంభమైంది. సాయంత్రం ఐదు గంటలకు ముగుస్తుంది.

నెల్లూరులో

నెల్లూరు, నవంబరు 17 : రాష్ట్ర ఎన్.జి.ఓ.ల సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ వి.రాజారెడ్డి, జిల్లా ఎన్.జి.ఓ.ల సంఘాధ్యక్షుడు, పట్టణ ఎన్.జి.ఓ.ల సంఘాధ్యక్షుల నాయకత్వమున నేడిక్కడ కలెక్టరు కార్యాలయం ముందు 100 మంది స్థానిక ఉద్యోగులు ధరణా జరిపారు.

అధిక ధరలను అరికట్టాలని, కరువుభత్యం పెంచాలని, కడప కాల్పులపై న్యాయవిచారణ సంఘం నివేదికను ప్రకటించాలని, శ్రీ బి.బి. రామకృష్ణారావును తిరిగి ఉద్యోగంలో చేరుకోవాలని వారు కోరారు. (స్వ.ని.)

విజయవాడలో

కేంద్ర ప్రభుత్వోద్యోగులతో సరిసమానంగా తమకు కరువుభత్యాన్ని చెల్లించాలని కోరుతూ పశ్చిమకృష్ణా ఎన్.జి.ఓ.ల సంఘం సభ్యులు సుమారు రెండువేల మంది ఈరోజు ఉదయం విజయవాడలో తాలూకా కార్యాలయం ముందు ధరణా ప్రారంభించారు.

రాష్ట్ర ఎన్.జి.ఓ.ల సంఘం ఇచ్చిన అదే పిలుపుపై ఈ ధరణా జరుపబడుతున్నది.

ఎం. ఆర్. కృష్ణకు నాయకత్వంకోసం కొందరి ప్రయత్నం

న్యూఢిల్లీ, నవంబరు 17: శ్రీ ఎం. ఆర్. కృష్ణ రాష్ట్ర శాసనసభా కాంగ్రెస్ పక్ష నాయకత్వానికి పోటీ రేసు ఆశ్చర్యకరమైన అభ్యర్థి అని అధికార వర్గాలకు సన్నిహితులు అయిన మధ్యవర్తులు కొందరు గట్టిగా ప్రయత్నిస్తున్నారు.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, నాయకత్వానికి పోటీ పడుతున్న శ్రీయుతులు ఎన్. రామచంద్రారెడ్డి, జి. సత్యనారాయణ మధ్యవర్తులుగా అయినవారు ఉన్నదని వారు వెల్లడిస్తారు. కాని అందుకు ఆధారాలేవీ సమర్పించడంలేదు.

ఇదిలా వుండగా పక్షనాయకత్వం సమస్యపై తమ అభిప్రాయాలను పెద్దలకు ఆంధ్ర పార్లమెంటు సభ్యులంతా ప్రధాన మంత్రిని కలుసుకోవాలని మొదట్లో అనుకున్నారు. కాని ఆమెను నేరుగా కలుసుకున్నారు. ఇది కొందరికి నిరుత్సాహాన్ని కలిగించింది. ఈ అభ్యర్థి అనుకూలంగా ప్రధానిపై ఒత్తిడి తేకుండా రాకూడదని ఆమెను కలుసుకోనివారు ఆశించి కొనసాగుతున్నారు.

21.వ తెలంగాణావారి ధరణా

హైదరాబాద్, నవంబరు 17 : తెలంగాణా నాన్ గెజిటెడ్ ఉద్యోగుల కొర్కెల సాధనకోసం ఈనెల 21వ తేదీన సచివాలయం ముందు ధరణా జరుపనున్నట్లు, ఈ ఉద్యోగుల కేంద్ర సంఘం అధ్యక్షులు శ్రీ బి.రోబయ్య ప్రభృతులు నేడొక ప్రకటన చేశారు.

వాడకందార్లకు పెట్రోలు ధరను హెచ్చింపు

అంతర్జాతీయసంస్థ అధికారి సూచన

వియన్నా, నవంబరు 17 : ఇంధన దుర్వినియోగమును నివారించేందుకు సూచనకు వాడకందార్లు ఎక్కువగా చెల్లించేటు చేయాలని సూచన ధరలను కంట్రోలు చేసే అంతర్జాతీయ సంస్థ ఉన్నతాధికారి ఒకరు చెప్పారు.

"వినియోగాన్ని తగ్గించి దుర్వినియోగాన్ని ఆపుటకు ధరలను హెచ్చించి తీరాలని ఒక ఇంటర్వ్యూలో పెట్రోలియం ఎగుమతి చేసేదేశాల వ్యవస్థ ప్రధాన కార్యదర్శి శ్రీ అబెల్ రహమాన్ ఖాన్ చెప్పారు.

క్రూడాయిల్ ధరను ఇతర ఇంధనములతో సమానంగా హెచ్చించటం అవసరం అని భావిస్తున్నట్లు ఆయన చెప్పారు.

ద్రవ్యవిపయాలు.ఎగుమతులు: 19 న పణాళికా సంఘం చర్చ

న్యూఢిల్లీ, నవంబరు 17 : ప్రధాన మంత్రి నిర్ణయాల మేరకు ఎగుమతులు, ఆదాయం సంపత్తి, వేతనాలు, ఉత్పత్తి, నిధులు మొదలైనవి సంబంధించి ఒక విధానం రూపొందించడం గురించి సమీక్షించేందుకు ప్రణాళిక సంఘం సోమవారంనాడు సమావేశమవుతున్నది.

ఇటీవల ప్రణాళికలో ప్రభుత్వ రంగం నిధులు రు. 37250 కోట్ల మేరకు వుండగా ప్రణాళికాసంఘం గుర్తుపారంగానూ నిధులు యించింది. వార్షిక ప్రగతిలేక స్వల్ప శాతంగా నిర్ణయించి వున్నది.

ప్రణాళిక మొదటి రెండేళ్ళలోను లోటు దారి ద్రవ్యవిధానాల అవశ్యకత నుండబోయే ప్రణాళికాసంఘం భావిస్తున్నది. అభివృద్ధి రేటు గమనించి దిశ్కాలక పేసుకుని సరి అభివృద్ధి సాధించినది. ధరలు స్థిరంగా వుంటాయని భావించింది. ప్రణాళిక చివరి మూడేండ్లలో రు. 1000 కోట్ల వరకు లోటుదారి ద్రవ్యవిధానం అమలుపరుచుకు అవకాశం కల్పించబడింది.

ఇక ఆదాయం సంపత్తి విషయంలో ప్రణాళికా సంఘం అభివృద్ధికి ఒక వ్యూహం రూపొందిస్తున్నది. దాని ప్రకారంగా జనాలలో పలు దిగువ స్థానంలో వున్న 30 శాతానికి ఉదార్థమయిన ఆదాయం పరితం కనుపించవలసి వుంది. ఈ అంశంపై పరిశీలన కొనసాగుతున్నాయి.

కేంద్రమంత్రిమండలి నవంబరు 20న జాతీయాభివృద్ధిమండలి డిసెంబరు 6, 8 తేదీలలో ప్రణాళికముసాయిదాను పరిశీలిస్తాయి. ఆ పిమ్మట పార్లమెంటుకు సమర్పణ జరుగుతుంది.

విమాన సర్వీసులకు ఆటంకం : సిబ్బంది ఆందోళన ఫలితం

న్యూఢిల్లీ, నవంబరు 18: మెయిన్‌లు వెన్సు ఇంజనీర్లు మందకొడిగా పనిచేసే పద్ధతిలో ప్రారంభించిన ఆందోళన ఫలితంగా ఢిల్లీ, బొంబాయి, కలకత్తా, మద్రాసు ప్రాంతీయ కేంద్రాలలో విమానాలు అభ్యంతరకావటం నిలిచిపోవటం కష్టంగా తయారైందని ఇండియన్ ఎయిర్ లైన్స్ యాజమాన్యాల ప్రకటించింది.

క్రిందటి సోమవారంనాడు ప్రవేశపెట్టబడిన కొత్తపద్ధతిని ప్రతిఘటిస్తూ దేశవ్యాప్తంగా ఇండియన్ ఎయిర్ లైన్స్‌కు చెందిన సాంకేతిక ఉద్యోగులు యితర ఉద్యోగులు ముందు ప్రకటన చేయకుండా యీ ఆందోళన ప్రారంభించి ఆరు రోజులైంది.

పశ్చిమబెంగాల్ బంద్‌వల్ల నేడు కలకత్తాలో పరిస్థితి అధ్వాన్నమైంది. రెండు సర్వీసులు మాత్రం బొంబాయికి, ఢిల్లీకి నడిచాయి.

ఢిల్లీనుంచి ఆరు విమానాలు బయలుదేరాయి. అయితే గంట, గంటన్నర ఆలస్యం జరిగింది.

బొంబాయిలో 9 సర్వీసులు నడిచాయి. కాని అవి కూడా ఆరగంట నుంచి గంట వరకు ఆలస్యంగా నడిచాయి.

మద్రాసులో పరిస్థితిలో పెద్దగా మెరుగుదల వుంది. కొత్తపద్ధతి నడుస్తుంది. కాని 60 శాతం వరకు వుంది.

దేశం యుద్ధాన్ని పోలిన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది

--ప్రతిపక్షాలకు ప్రధాని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, నవంబరు 17 : దేశం ప్రస్తుతం ఎదుర్కొంటున్నఆర్థికసంక్షోభాన్ని యుద్ధంలో పోల్చి, పరిస్థితి, ప్రతిపక్షాలు, ఆర్థికవేత్తల కాన్ఫరెన్సులు, ప్రభుత్వంగానీ కలసి ఆలోచించి పరిష్కారం కనుగొనవలసిన స్థితిలో వుందని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి చెప్పారు.

చిన్‌హాట్‌లో గోమతిమోర రు. 8 కోట్లతో నిర్మించనున్న ఆర్వేడక్టుకు శంకుస్థాపన చేసిన అనంతరం మా ఇద్దరూ ఈ విషయం చెప్పారు.

అంతకుముందు ప్రధానమంత్రి లాంఛనంగా హిందూస్థాన్ ఎయిర్‌నాటిక్స్ లిమిటెడ్ వారి కూర్పు, ఉత్పత్తి విభాగానికి ప్రారంభోత్సవం జరిపారు.

చిన్న రాజకీయ, ఆర్థిక విధానాలతోబాటు ఇంగ్లండు, ఫ్రాన్సు, సోవియట్ యూనియన్‌లు తమసాంకేతికసాధనసంపత్తినిబట్టి కేంద్రీకరించిన ఫ్యాక్టరీ ప్రపంచంలో ఇది ఒక్కటే.

ఈ సందర్భాన ప్రధానమంత్రి ఇంకా ఇలా అన్నారు. "ప్రతిపక్షాలు బంద్‌లు గూర్చి సమ్మెలు, ఆందోళనలు గూర్చి మాత్రమే మాట్లాడుతూ వుండటం దురదృష్టకరం. ఇది ప్రజలను ఉద్రిక్తపరచేందుకు ఉపయోగించవచ్చు. కాని సమస్యల పరిష్కారానికి పనికిరాదు. ఆందోళనలవల్ల పరిష్కారం క్లిష్టం అవుతుంది. యుద్ధం వచ్చినప్పుడు అంతా ఏకం అయినట్లు ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడుటకు కలిసికట్టుగా పనిచేయాలి. ప్రజల సహకారం లేనిదే ఏమీ సాధ్యంకాదు" అని ప్రధాని అన్నారు.

ఆర్థికచిక్కులు ఎప్పుడు తీరుతాయో చెప్పజాలమనీ, ప్రభుత్వం అదీనంలోని విషయాలు అనేకం వున్నాయని అన్నారు. ఉదాహరణకు దిగుమతి అయిన యంత్రాలు, సూచి దరలను పేర్కొన్నారు.

సమితి మధ్యప్రాచ్య సైన్యం ఖర్చు : ఆమోదానికి సిఫార్సు

జక్కరాజ్యసమితి, నవంబరు 17 : సమితి మధ్యప్రాచ్య బలానికి ఆరు మాసాలకు మూడు కోట్ల డాలర్ల బడ్జెట్‌ను ఆమోదించటానికి 13 మంది సభ్యులు గల సమితి ఆర్థిక నిధుల బృందం సర్వప్రతినిధి సభకు సిఫార్సు చేసింది.

సమితి బడ్జెట్‌కు ఒక ప్రత్యేక ఖాతాను ఏర్పాటు చేసేందుకు గూడా పాలక, బడ్జెట్ వ్యవహారాలకు సంబంధించిన సలహాసంఘం సంకల్పించింది.

ఉపాధ్యాయులకు శిక్షణ

లక్కిరెడ్డిపల్లి, నవంబరు 17 : మట్టి తాగటిపల్లెలో యింటేవల ప్రాంతీయ ఉపాధ్యాయులకు విద్యాప్రణాళికలకు సంబంధించి శిక్షణ యివ్వబడింది. శ్రీ ఎం. వెంకటాచలం శిక్షణ శిబిరానికి ప్రారంభోత్సవం జరిపారు. సమితి విద్యావిస్తరణాధికారి శ్రీ ఎస్.మహమూద్ శిబిర ఉద్దేశాలను వివరించారు. 35 మంది ఉపాధ్యాయులు శిక్షణ పొందారు.

'బెంగాల్ బంద్'పట్ల ప్రజల వ్యతిరేకత: ముఖ్యమంత్రి

వెల్లడి : 100 మంది అరెస్టు : కొన్నిచోట్ల సంఘటనలు

కలకత్తా, నవంబరు 17 : నగరంలోను, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలోను కూడా 'బెంగాల్ బంద్' సందర్భంలో పౌరజీవనం యథేచ్ఛగా ప్రశాంతంగా మామూలుగానే వున్నది.

మధ్యాహ్నానికి అందినవార్తలు పురస్కరించుకుని ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థశంకర రాయ్ విలేకరులతో మాట్లాడుతూ జూలై 27 బంద్ నాటికంటే ఈవారం జరుపబడిన 'బంద్'కు ప్రజల వ్యతిరేకత కొంచెం ఎక్కువగా కనపడ్డిందని చెప్పారు.

కమ్యూనిస్టు పార్టీ (మా) అధ్యర్యాన గల కార్మిక సంఘాలు స్వతంత్రం నేడు బంద్ పూర్తి విజయవంతమయిందని పేర్కొంటాయి. కార్మికులు విశేషసంఖ్యలో పాల్గొన్నారని తెలిపాయి.

పోలీసులు సుమారు 100 మందిని — 21 మహిళలు సహా— నగరంలోను, జిల్లాలోను అరెస్టు చేశారు. నేడు అడపా దడపా చిన్నకుపుడుతూ, వదిలాలి పీచింది. అరెస్టయి

వారిలో ఆర్.ఎస్.పి. నాయకుడు శ్రీ నాని పట్టాచార్య కూడా వున్నారు. బస్సు సర్వీసులను నిలిపివేయవలసిందిగా ప్రజలను రెచ్చగొట్టిన కారణం మీద ఈయనను అరెస్టు చేశారు.

సెంట్రల్ కలకత్తాలోని బవుబజారు ప్రాంతంలో బస్సులు, ట్రాములపై దాడులు జరిగాయి. వాటి నడకకు అవరోధం కలిగించే ప్రయత్నాలు జరిగాయి. ఒక బస్సు రెండు ట్రాముబండ్లు కిటికీలద్దాలు రాళ్ళు విసరుడు మూలంగా పగిలిపోయాయి.

మొత్తం ఐదు ప్రభుత్వ బస్సులు నాశనం చేయబడ్డాయి. ఒకటి జలపాయగురిలోను, తతిమాది మొయినాగురి పట్టణంలోను ధ్వంసం చేయబడినవి. పోలీసుల అక్కడి నుండగురిని అరెస్టుచేశారు. మొయినాగురి వద్ద భూసంస్కరణల జూనియర్ అధికారి కార్యాలయాన్ని ధ్వంసం చేశారు. తలుపులు, కిటికీలు పగులచేశారు.

కలకత్తాలో టాక్సీలు, స్వంతకార్లు, నిన్నటి తక్కువ సంఖ్యలో నడిచాయి. బస్సులు, ట్రాములు మామూలుగా నడిచాయి. రేవులో పనులు కూడా మామూలుగానే సాగాయి. కార్మికులు సంచుమించు నూటికి నూరుమంది వచ్చినా, మిగతావర్గాల ఉద్యోగులు మాత్రం తక్కువగా వచ్చారని పోర్టు కమిషనర్ పి.సి. మిత్రా చెప్పారు.

పూనా కార్మికునికి 'శ్రమవీర' జాతీయ అవార్డు ప్రదానం

న్యూఢిల్లీ, నవంబరు 17: సిద్ధుచుక్కి సహాయంతో పనిచేయగల ఒక క్రొత్తరకం 'హృదయస్పందిని పరీక్షా యంత్రాన్ని కనిపెట్టిన పూనా కార్మికునికి "శ్రమ వీర" జాతీయ అవార్డు అభించింది. రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ఇతని నేడు స్వయంగా అవార్డును అందజేశారు.

ఇతని పేరు ఎం. టి. చంద్‌నాని. సైనిక స్థావరం తాలూకా వర్క్ షాప్‌లో పని చేస్తున్నాడు. ఇతను కనిపెట్టిన యంత్రం దిగుమతి చేసుకునేదానికంటే మెరుగైనది. దీని ఖరీదు రు. 1250 వుంటుంది.

మొత్తం 40 మంది కార్మికులుఉత్పత్తి పెంచడానికి, సామర్థ్యం మెరుగు పరచడానికి చేసిన ప్రతిపాదనలు పురస్కరించుకుని వారికి శ్రీ వి. వి. గిరి అవార్డులను ప్రదానం చేశారు. 97 ఫ్యాక్టరీలకు కూడా జాతీయ భద్రతా అవార్డులు ప్రసాదించారు.

విజేతలను అభినందిస్తూ శ్రీ గిరి, యజమానులు సాంకేతిక విషయాలు గురించే ఎక్కువ శ్రద్ధ చూపుతూ మానవతాసంబంధమైన అంశాలపట్ల శ్రద్ధ వహించనివ్వలేదని అధికోత్పత్తిని సాధించలేరని చెప్పారు.

కార్మికమంత్రి శ్రీ కె. వి. రఘునాథ రెడ్డి మాట్లాడుతూ ప్రమాదాలు పెరిగి పోతున్నవి దృష్టి పెట్టవలసి వుంది. కేవలం ప్రమాదకరమైన పనులలో నిమగ్నులై వున్న కార్మికులు, పనిచేసే పోట్ల బట్టలలో విభాగాలు ఏర్పాటు చేయవలసిందిగా ఫ్యాక్టరీలను పతి చేసే ఆలోచన కలదని చెప్పారు.

కేంద్ర కార్మిక సహాయ మంత్రులు పరిశ్రమల వారీగా ప్రత్యేకతల గల విభాగాలు ఏర్పాటుకు కూడా ఆలోచన కలదు. అవి ఆరోగ్య యంత్రాలు, పని పద్ధతుల భద్రత చేర్చేవిగా వుంటేల్లు మారగలవని చెప్పారు.

ఖరీఫ్ ధాన్యాల సేకరణ

న్యూఢిల్లీ, నవంబరు 17: మండీలకు కొత్త పంట రావటం క్రమంగా పెరుగుతుండటంతో ఖరీఫ్ ధాన్యాల సేకరణ బాగా పుంజుకుంటున్నదని, అధికారి రిత్రా నేడు యిక్కడ పేర్కొనబడింది.

నేటి మధ్యాహ్నం వరకు సుమారు 7లక్షల టన్నుల వరకు ప్రొక్యూర్‌మెంటు జరిగింది. అందులో 5.8 లక్షల టన్నుల బియ్యమని తెలుపబడింది. క్రిందటి సంవత్సరం యిదే తేదీన 2.33 లక్షల టన్నుల మేరకు ప్రొక్యూర్‌మెంటు జరుగగా, అందులో బియ్యం 2.30 లక్షల టన్నులుగా పేర్కొనబడింది.

ఖరీఫ్ పంటల సేకరణ కొన్నిరాష్ట్రాలలో క్రిందటి నెలాఖరున ప్రారంభమై వుండగా యితరరాష్ట్రాలలో యీనెల ఆరంభమైంది. ఎంతవరకు సేకరించబడినా దాదాపు 7 లక్షల టన్నులలో సంజాళి నుంచి సుమారు 3.75 లక్షల టన్నుల ఉన్నట్లు ఉన్నమైంది.

నెల్లూరులో పాల కార్డుల పంపిణీ

నెల్లూరు, నవంబరు 17 : ఈనెల 20వ తేదీ నుంచి 30వ తేదీ వరకు యిక్కడ అంతటా బాత్‌ఎరక్ పాలకార్డుల పంపిణీ చేయబడుతుందని తెలుస్తున్నది.

కర్నూలు బి. ఇడి. కాలేజీలో సీట్లు

టీచర్లకు కోటా పెంచాలని విజ్ఞప్తి

గుంటూరు, నవంబరు 17 : కర్నూలు బి.ఇడి. కాలేజీలలో టీచర్లకు సీటు కెటాయించవలసిన 10 నుండి 25కు పెంచాలని అఖిలభారత అల్పసంఖ్యాక, బలహీనవర్గాల సమాఖ్య గుంటూరు విభాగం కన్వీనరు (ఎస్.బాజాపాస్టేన్ ఒక వినతిపత్రంలో విద్యాశాఖ డైరెక్టరుకు విజ్ఞప్తి చేశారు.

స్వల్పకాలపు బి.ఇడి. కోర్సు చదువు చేయదలచుకున్నవారు, 10 ఏండ్లకుపైగా సర్వీసున్న టీచరు ఎక్కువగా వున్నందున బి.ఇడి. చదువు కోరదలచిన టీచర్లకు సీటు కోటా పెంచడం అవసరమని ఆయన పేర్కొన్నారు.

ఏథెన్సులో సైనిక శాసనం

ఏథెన్సు, నవంబరు 17 : గ్రీకు ప్రభుత్వం నేడు ఏథెన్సులో సైనిక శాసనం ప్రకటించింది. సైనిక నియంత్రణలో వున్న ఆధ్యక్షుడు జార్జి పపాడోపౌలో కూడా కొలువులు గోల్పోయారు. లోజ పాట విద్యార్థుల ప్రదర్శనలు అనంతరం ఈ చర్య తీసుకోబడింది.

రేసులు

(అశ్వ హోష)

మద్రాసు, నవంబర్ 17: నిన్న ఆరు నారం గెంటీ రేసులలో గెలుపొందిన గుర్రాల వివరాలు :

మొదటి రేసు

1. కాస్టులేట్	57	రు.	16
	ప్లేస్	రు.	10
2. పాత్‌రోస్	ప్లేస్	రు.	10
3. డింగ్ ఏ లింగ్	ప్లేస్	రు.	20
పార్‌కాస్ట్ :		రు.	13

రెండవ రేసు

1. స్కైరోకెట్	15	రు.	44
	ప్లేస్	రు.	18
2. కాయిల్ ఎంటర్‌ప్రైజ్	ప్లేస్	రు.	16
పార్‌కాస్ట్ :		రు.	74

మూడవ రేసు

1. న్యూక్లి యా	ప్లేస్	రు.	16
	ప్లేస్	రు.	12
2. జర్నీ	ప్లేస్	రు.	16
పార్‌కాస్ట్ :		రు.	27

నాలుగవ రేసు

1 గామర్ స్టీన్	ప్లేస్	రు.	18
	ప్లేస్	రు.	10
2 కూరాత్	ప్లేస్	రు.	10
3 గ్రే పెరల్	ప్లేస్	రు.	14
పార్‌కాస్ట్ :		రు.	17

ఐదవ రేసు

1 రేమ్మా	ప్లేస్	రు.	60
	ప్లేస్	రు.	20
2 క్రిస్టాన్	ప్లేస్	రు.	14
3 ది జనరల్	ప్లేస్	రు.	42
పార్‌కాస్ట్ :		రు.	129

ఆరవ రేసు

1 మైకా లోన్	ప్లేస్	రు.	32
	ప్లేస్	రు.	12
2. బియ్యస్ ప్రైడ్	ప్లేస్	రు.	16
పార్‌కాస్ట్ :		రు.	25

డబుల్ రు. 93 (70 టిక్కెట్లు)

టిబుల్ రు. 318 (268 టిక్కెట్లు)

జాక్‌పాట్: రు. 8,099 (6 టిక్కెట్లు)

జాక్‌పాట్ కన్సోలేషన్: రు. 771 (42 టిక్కెట్లు)

మొదటి తనాలా: రు. 44 (246 టిక్కెట్లు)

రెండవ తనాలా: రు. 2,225 (6 టిక్కెట్లు)

"నా గొంతుకవొంటి అపరిమితమైన బాధపడ్డాను కాని స్ట్రెప్సిల్స్ తీసుకోవటంతో నాకు సత్వరమైన ఉపశాంతి లభించింది"

శీఘ్రకరమైన గుణకరమైన నివారణలు

లెమన్ - ఆరెంజ్ రెగ్యులర్

నాదగ్గు మరియు గొంతు నొప్పి స్పెషలిస్టు

డాక్టర్ నిల్ వాడి మాడబడిన

స్ట్రెప్సిల్స్ లో

మీకు సత్వరమైన నిశ్చయమైన ఉపశాంతిని కలిగించటానికి 2 ప్రత్యేకమైన యాంటిసెప్టిక్‌లు ఉన్నాయి.

CMBS-SD-152 TEL

పశ్చిమగోదావరి జిల్లా పరిషత్

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి కార్యాలయము

టెండరు నోటీసు నెం 13/73-74 తేది 8-11-73

ఈ క్రింద తెలుపబడిన పనికి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ నందు నమోదు కాబడిన కాంట్రాక్టర్ల వద్ద నుండి సీలుచేసిన టెండర్లు ఇంజనీర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి కార్యాలయము నందు 30.11.73 తేదీ సాయంత్రము 4 గంటల వరకు తీసికొనబడును అదేరోజున 4.15 పి.ంకు టెండరు జిల్లా పరిషత్ ఇంజనీరు వారిచేగాని లేక వారిచే నియమింపబడిన వారిచేనా తెరువబడును.

టెండరు ఫారములు కొరకు దరఖాస్తులు రిజిస్టరయిన కాంట్రాక్టర్ల వద్ద నుండి 23-11-73 తేది సాయంకాలము 4.30 గంటల వరకు తీసికొనబడును.

వదరు టెండరు డాక్యుమెంట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి కార్యాలయము నుండి 26.11.73నుండి 28.11.73వరకు ఆఫీసు పనివేళలో అమ్మకమునకు అందించబడును.

ఇతర వివరములు ఆఫీసునందు తెలిసికొనవలెను.

పథకపు సంఖ్య	పని వివరములు	షెడ్యూలు ఖరీదు	అమ్మకపు సమ్మ	ధరావతు పెమ్ము	పనిచేయు కాలపరిమితి	పనిపిడి సమ్మ
		రు.	రూ.పై.	రూ.	నెలలు	
1.	చింతలపూడి వద్ద ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల హాస్టలు భవన నిర్మాణము.	15	0.45	1500	3	ఎన్.ఎస్
2.	గణపవరము ప్రభుత్వసాంఘిక సంక్షేమ హాస్టలు భవన నిర్మాణమునకు.	15	0.45	1500	3	"
3.	ఏలూరు ప్రభుత్వ డి.ఎస్.టి. బాలికల హాస్టలు నిర్మాణము	15	0.45	1500	3	"
4.	కడకట్ల వద్ద ప్రభుత్వసాంఘిక సంక్షేమ ప్రాథమిక పాఠశాల నిర్మాణమునకు.	15	0.45	1500	3	"
5.	మల్లవరము చంద్రవరము రోడ్డుపైన తారు రోడ్డు వేయుట గురించి.	15	0.45	1250	4	"

(సం) కె. వి. సుబ్బారావు

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, జిల్లాపరిషత్, ఏలూరు

వైద్య నిపుణుల రాక!

చర్మ వ్యాధులు, ఆస్మా, నరముల బలహీనత నిపుణులు

మా ప్రధాన నిష్ణాత వైద్యులు

Dr. R. V. రాజన్, R.M.P. (Ind)S.M.P.

క్రింది కేంద్రాలకు ప్రతినెల వస్తున్నారు. తామర, బొల్లి, తెల్లమచ్చ, మేహమచ్చలు, సహమేహం, ఆస్మా, దగ్గు, రొమ్ము కానం, నరముల బలహీనత, ధాతు బలహీనత, జీవిత సుఖం లేనివారు వెంటనే మా వైద్యుని సంప్రదించి సుఖం పుచ్చుకొనండి.

సంప్రదింపునకు ఫీజు రు. 3. సంప్రదించే వేళలు ఉ. 8 నుండి 12 & మ. 2 నుండి 4

19	బమ్మం—శేషమహాలక్ష్మి, (మైసూర్ కేఫ్) బస్సుస్టాండు సమీపం
20	గుడివాడ—వెణ్ణుగళాడ్డి, మునిసిపల్ ఆఫీసు ఎదుట
21	రాజమండ్రి— శాంతి నివాస్, మెయిన్ రోడ్డు.
22	తాడేపల్లిగూడెం— శాంతి నివాస్ హోటల్, రైల్వేస్టేషన్ ఎదుట.
23	విజయవాడ— మోదరన్ కేఫ్, బందరుకాలువ చౌక్.
24	గుంటూరు— ఉడిపి కృష్ణా భవన్, స్టేషన్ రోడ్.
25	నర్సరావుపేట—శ్రీనివాస్ లాడ్జి, తాలూకా ఆఫీసు వద్ద.
26	ఒంగోలు — హోటల్ అబిలాష్, మెయిన్ రోడ్.
27	నెల్లూరు— శ్రీ కోమల లాడ్జి, జె. జి. స్ట్రీట్.
28	తిరుపతి— హోటల్ భీమాస్, రైల్వేస్టేషన్ వద్ద.
29	చిత్తూరు— ఎం. ఎస్. ఆర్. లాడ్జి, హైరోడ్.

KARTHIKEYA VAIDYASALAI, PALANI, TAMIL NADU.

మెటాసిస్టాక్స్

నిజమైన సిస్టమిక్ కీటక సంహారిణి

ఈ క్రింది చీడపురుగులను గొప్పగా నాశనం చేస్తుంది.



ముడుత, దోమ, పేను, తెల్లతొగ, ఎర్రతెగులు

పాదాన్ని పీల్చే ఇతర పురుగులు

మెటాసిస్టాక్స్ ఎక్కువ కాలం నిలువయుండి బాగా పనిచేస్తుంది. అందుచే పంటకు కోయడానికి 3 వారములు ముందు మాత్రమే చల్లాలి. ప్రతి ఏపాతో వుంతే కరపత్రాన్ని చదివి అర్థం చేసుకోండి.

మెటాసిస్టాక్స్

పాదాన్ని పీల్చే అన్ని చీడపురుగులను నిమ్ము నివారిస్తుంది.

BAYER నాణ్యతగల బేయర్ క్రిమిసంహారక మందులు

మేలి సరుకునే ఎగుమతి చేయండి !

మీరు యెప్పుడు అటో విడిభాగాలు కొన్నా జి. ఎస్. నే అడిగి కొనండి.

జి.ఎస్. ఆటో విడిభాగములు అని అడిగింది. జి. ఎస్. నిర్మాణం దిటంగా పనిచేయును. ఆటో విభాగములు యెక్కడ అవసరమైనా ఆ అంతర్జాతీయ మా కస్టమర్లందరంతటా జి.ఎస్. అమ్ముబడుచున్నవి.

G.S. TRADE MARK

ఉత్పత్తిదారు :

గురుముఖ్ సింగ్ & సన్సు

లూధియానా—3.



పసికందుల వెన్నెలచిందులు
శ్రీ గిరిజా గ్రైండ్స్
3, 4, 5 తరగతులకు
ప్రతిగ్రేడునందు
అత్యుత్తమ మార్కులు వచ్చినవి!
మరి మీ పాప్రుడి!





రేడియో మెకానిక్

ESTD 1963 ఉచిత భోజనసౌకర్యములతో కూడినరేడియోమెకానిక్స్ & Other Courses ఉద్యోగముల ట్రైనింగ్ పొందుటకు విద్యార్థులకు 1 రూ. ఎం. ఒ. పెయండ. B.T. & I.T.College (Govt.reg'd) Guntur 4

కావలెను

శ్రీ దుర్గామల్లేశ్వర యండూరి రామలింగేశ్వరరావు హైస్కూలు శివాలయంవీధి, విజయవాడ—1 నందు ప్రధానోపాధ్యాయుడు. తేది 1—1—1974నుండి కావలసియున్నది. బి.ఎస్‌సి., బి.ఇడి, నేచురల్ సైన్సు & మేథ్స్ లేక ఇంగ్లీషు అభ్యర్థులకు ప్రాముఖ్య మివ్వబడును. 5 సంవత్సరములకు పైబడిన అనుభవము ఉండవలెను. కనుక పూర్తి అర్హతలు గల అభ్యర్థులు తమ ధరఖాస్తులను 30—11—73వ తేదీలోగా సంపవలెను. దరఖాస్తు నమూనాలు కృష్ణాజిల్లా డి. ఇ. వో. గారికి కూడ పంపవలెను.

వల్లంకొండ వెంకటేశ్వర్లు, కరస్పాండెంట్, విజయవాడ, తేది 15—11—73

రాజకపూర్ నిర్మించిన
సినిమాలన్నింటికీ ఇటువంటి కలెక్షన్లు
రాలేదు!
మొదటి రెండు వారాల్లో
పబ్లు అయినా మెత్తం!
విజయవాడ రూ 84,226-10
వైజాగ్ రూ 59,131-00
గుంటూరు రూ 38,870-00
బాబీ బాబీ బాబీ బాబీ

పొరుగు దేశాలతో వర్తక వాణిజ్యాలవృద్ధికి భారత్ శ్రద్ధ

—చటోపాధ్యాయ వివరణ

ఎకరాకు 50 బస్తాల వరిపంట

సిద్దిపేట, నవంబరు 17: అదివరకు ఎరి పంగడమగు జ. ఇ. టి. 1991, శ్రీ సిద్దరాజు రాజేశ్వరరెడ్డి పొలములో సుందరి విద్యుచ్ఛక్తి పంపు ద్వారా సేచనపారుదల యుగచున్న భూమిలో, అధికోత్పత్తికి నిర్దేశింపబడిన ప్రత్యేక ప్లాట్లులో కేవలము రసాయనికపు పెరుగులను నిర్ణీతమైన మోతాదులలో ఉపయోగించి స్థానిక సహాయ వ్యవసాయాధికారి శ్రీ టి. నరసింహులు పర్యవేక్షణ క్రింద శ్రీ సి. పిచ్చిరెడ్డి (వి. డి. ఒ.) సహకారముతో పండింపబడిన వైరును, ఈరోజు గిద్దలూరు లక్ష్మీస్టోటు ప్రాజెక్టు ఆఫీసరు (టోకాలు) శ్రీ సుదర్శనరావు, కుటుంబము రైతులు, పత్రికా విలేకరుల సమక్షమున కోసి, బార్లిడి చేసి తూకము చేయగ ఎకరమునకు 3740 కేజీలు (50 బస్తాలు) ధాన్యము దిగుబడి యైనది. ఈరకమైన అధిక దిగుబడి వంగడము యిట్టి దుర్భిక్ష ప్రాంతములో గిరిజ్జ రాలుబడిని సాధించుట గణనీయము.

ఉదయగిరి సమితిలో జీడిమామిడి, కొబ్బరి చెట్ల పెంపకం

జిల్లా కలెక్టరు సూచన

ఉదయగిరి, నవంబరు 17: ఉదయగిరి సమితిలోని ఆటవీభూములలో జీడిమామిడి, మామిడి, కొబ్బరి చెట్లను పెంచడానికి ఆటవీ శాఖాధికారులలో సంప్రతించి కృషి చేయాలని నెల్లూరుజిల్లా కలెక్టరు వ్యవసాయశాఖ వారికి సూచించారు.

ఇటీవల యిక్కడ సమితి కార్యాలయంలో జరిగిన సమావేశంలో సమితి అభివృద్ధి కార్యక్రమాలను కలెక్టరు సమీక్షించారు. బి.డి.వో. శ్రీ ఎమ్. నరకోటి తమ నివేదికను సమర్పించారు.

ఈ నెల ఆరు సహకార సంఘాల ద్వారా రైతులకు సరఫరా చేయడానికి రెండుటన్నుల రసాయనిక ఎరువులు కేటాయించడం జరిగింది.

సమితి ప్రాథమికోన్నత పాఠశాలల్లో హిందీ పండితులను నియమించాలని శాసన సభ్యుడు శ్రీ సి.వెంచురామయ్య కోరారు.

కలెక్టరు శ్రీ కె.వోబయ్య, సీతారామపురంలోని హరిజన గిరిజనవాడను సందర్శించి, 42 ఇండ్లలో వున్న వారికి ఇళ్ల పట్టాలు పంచిపెట్టారు.

స్యాంటియాగో, నవంబరు 18: పొరుగు దేశాలయిన పెరు, బొలివియా, బ్రెజిల్, నేపాల్, ఇరాన్, ఆఫ్గనిస్థాన్, సూడాన్ సంబంధాలు పెర్పడితే పాకిస్థాన్ మొదలగు వాటితో వర్తక వాణిజ్యాలు పెంపొందించుకోవడంలో ఇతోధికంగా శ్రద్ధ కనుబరుచగలదని కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ డి. పి. చట్టోపాధ్యాయ మిత్ర నిక్కడ ఆర్థిక శాస్త్ర నిపుణుల రచయితల పోరంలో ప్రసంగిస్తూ తెలియ జేశారు.

ఈ రాజ్యాలతో కలిసి సమష్టిగా ఒక వాణిజ్య వర్గం నంటేది ఏర్పాటు చేసేటుకు భారత్ చొరవ తీసుకోవచ్చునని సూచనగా చెప్పారు.

(ఈ వర్గం ఏర్పాటు సమీపదేశాల మధ్య జరిగే వాణిజ్యంలో కొన్ని సరుకులపై సుంకం తగ్గించడమో లేక లాగించడమో జరుగుతుంది. పైగా సరాయిదేశాలు ఎగుమతులు చేయడంలో పరస్పరం సహకరించుకుంటూ వుంటాయి.)

ఆఫ్రికాలో వాణిజ్యం విస్తరణ నిమిత్తం ఆఫ్రికాలోని వాణిజ్య వర్గం ప్రతినిధుల సమావేశం వచ్చే జనవరిలో ఏర్పాటు చేయదలచామని శ్రీ చట్టోపాధ్యాయ చెప్పారు.

"ఐదవ ప్రణాళికా కాలంలో ఎగుమతులు 7.6 శాతం మేరకు జరగాలి. ఆ లక్ష్యం సాధించాలంటే ఇప్పుడే ఎగుమతుల తీరు కొనసాగాలి. ఎగుమతుల పెంపుదలవలన ఐదవ ప్రణాళికా కాలం ఆఖరుకు విదేశీ ద్రవ్యం పరిస్థితి... కొంతవరకు మెరుగవవచ్చు.

ఈ నెల చివరలో సోవియట్ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ బ్రెజ్నేవ్ భారత్ రానున్నారు. భారత నాయకులతో చర్చలలో వచ్చే ఐదేండ్ల కాలానికి వాణిజ్యం, ఆర్థిక విషయాలలో సహకారం ప్రస్తావనకు వస్తుంది.

రష్యా, తూర్పు ఐరోపా దేశాలతో భారత్ వాణిజ్యం ఇంకా పుంజుకోవలసి వున్నది, పెట్టుబడి సామగ్రిని ఈ దేశాల నుంచి ఎగుమతి చేసుకునే అవకాశం లేకపోయినా ఇతర దిగుమతులను బహుముఖం గానించి అనేకంగా ఉభయత్రా కూడా వాణిజ్యం బాగా పెంపొందేట్టు చూడవలసి వున్నది.

"ఐరోపా విపణిలో వాణిజ్య సహకార వప్పందం డిసెంబరు లేదా, జనవరిలో జరుగగలదు. దానిమూలంగా విపణి దేశాలతో విడి విడిగాను సమిష్టిగాను వాణిజ్య సంబంధాలు పెంపొందుతాయి" అని శ్రీ చట్టోపాధ్యాయ వివరించారు.

తప్పక చూడండి!
విడిపోయిన పెద్దవాళ్ళ మనసులను మార్చి కలిపిన పసిపిల్ల రసవత్తర గాథ!
జానకీరామ్ ఫిల్మ్స్ వారి నవజీవన ప్రొడక్షన్స్ వారి
పసి హృదయాలు
దర్శకత్వం: యండమూరి వీరేంద్రనాథ్
సంగీతం: యండమూరి వీరేంద్రనాథ్

చంద్ర ఆర్ట్స్ వారి
డాక్టరుబాబు
అభిప్రాయ వేలిక

చిత్రం చూస్తున్నంతసేపు
ఓ మధురమైన రంగుల
స్వప్నసీమలో విహరిస్తున్నట్లు
నిలుచుంటుంది. ప్రతిధ్వనిస్తూ
హృదయాలకి హత్తుకుని
పోయేలా చిత్రించారు దర్శకులు
శ్రీ బాలచందర్ గారు.
ఈ మధ్య వచ్చిన చిత్రాలన్నిటి
లోకి నాకునచ్చిన రంగుల
చిత్రం ఇది!

కుమారి ముంతాజ్
(ఒక విద్యార్థిని)

రమణీయమైన
రంగులస్వప్నం!

నవంబర్ 23 విడుదల!
ఉదయం ఆటతో

శ్రీ టీమా ప్రొడక్షన్స్
మరపురాని మనిషి
నిర్మాత: తాతినేని రామారావు
దర్శకత్వం: ఎన్.ఎన్. భట్ట
అన్నపూర్ణా ఫిల్మ్స్ లిమిటెడ్

వివాహము





శ్రీ సి. సి. సుబ్బరాయుడు (ప్రెసిడెంట్, ఛేంబర్ ఆఫ్ కామర్సు & స్పెషల్ మేజిస్ట్రేటు, నెల్లూరు) గారి ప్రథమ పుత్రిక చి॥ సౌ॥ శాంతమ్మ, బి.ఎస్‌సి. కిన్ని, చి॥ ఎం. సుబ్బరాయప్రసాద్, బి.ఎస్‌సి. కిన్ని మరియు ద్వితీయ పుత్రిక చి॥ సౌ॥ సి. భాగ్యలక్ష్మి కిన్ని; చి॥ వి. సుధాకరరావు, బి.కాం. కున్ను యిటీవల నెల్లూరునందు వైభవముగా వివాహము జరిగినది.

తెలుగు
తెలుగు వారు నిర్మించిన సాంఘిక చిత్రము



అన్నపూర్ణ సినీ ఎంటర్‌ప్రైజెస్
నారద
సత్యా టాకీస్ -
సికింద్రాబాద్

ఈ రోజుతో మా చిత్రం "నారద" రెండు వందల రోజులు పూర్తి చేసుకున్న మహత్తర తరుణాన మాకు మహదవకాశాన్ని మహానందాన్ని కలుగజేయటంతో పాటు కాసులను ఆశీసులుగా కన్నీళ్లు దిరుజట్లులుగా, నవ్వులు పువ్వులుగా వెదజల్లిన రసార్థ ప్రేక్షక మహాశయులకు ఒకే కుటుంబంలోని సభ్యులలాగ పనిచేసి తమ సంపూర్ణమైన సహాయాన్ని అందజేసిన సాంఘిక వర్గానికి, తమ నటనా సామర్థ్యము చేత పరిపూర్ణమైన చిత్రంగా రూపొందడానికి కారకులైన తారాగణానికి, ప్రదర్శించిన థియేటర్ యాజమాన్యానికి, పంపిణీ దారులకు మా నమస్కృతులు.

అన్నపూర్ణ సినీ ఎంటర్‌ప్రైజెస్

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras—1. Editor: S. Radhakrishna.